పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
N 24 NEWS AWJA NEWS MEDIA TODAY
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 165 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 16-9-2026 పేజీలు 12 వేల 5/-

## నా పీఏ, పీఆర్‌వోపై ఠాణాలోనే దాడి

**రేవంత్ పాలనలో దిగజారిన శాంతిభద్రతలు**

**22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి**

**ఆస్తులను కొల్లగొడుతున్నారు**

**మేం అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలిపెట్టం: కేటీఆర్**

**కేటీఆర్ పీఆర్‌వో, పీఏపై దాడి జరగలేదు: డీసీపీ**

**కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు: కేటీఆర్**

**కేటీఆర్ పీఆర్‌వో, పీఏపై దాడి జరగలేదు: డీసీపీ శిల్పవల్లి**

**హైదరాబాద్, సెప్టెంబరు 15 మీడియా టుడే**
రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని, పోలీస్ స్టేషన్లలోనే దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ పేరుతో తన పీఏ, పీఆర్‌వోలను పోలీసు స్టేషన్‌ను తీసుకెళ్లిన సమయంలో దాడి జరిగిందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఇంటిపైనే వేలమంది గూండాలు దాడి చేసే స్థాయికి రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయని మండిపడ్డారు. మంగళవారం ఢిల్లీ వచ్చిన కేటీఆర్ ఏఎన్ఐ వార్త సంస్థతో, ఎక్స్ ప్లాట్‌ఫామ్‌పై చేసిన పోస్టులో రేవంత్ సర్కారుపై ఆరోపణలతో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని, ఖాకీలు కాంగ్రెస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. విచారణ పేరుతో పోల?సస్టేషన్‌కు వెళితే అక్కడ తన పీఆర్‌వో మహేష్ ముదిరాజ్, పీఏ మహేందర్‌రెడ్డిలపై ఏకంగా 15 మంది దాడి చేశారని పేర్కొన్నారు. "పోలీస్ స్టేషన్‌లోనే దాడి చేసిన ఆ 15 మంది గూండాలా? లేక పోలీసులా? అనేది తేలాలి" అని డిమాండ్ చేశారు. దీనిపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదన్నారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే భౌతిక దాడులకు దిగుతోందని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు. 22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణకు కేటీఆర్ డిమాండ్ చేశారు.



## 'ఇన్వెస్ట్ తెలంగాణ' సదస్సుకు రండి

**ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం**


**ఆగాఖాన్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రశంసలు**

**సిటీ కాలేజీ, ఉస్మానియా ఆస్పత్రిని పునరుద్ధరించాలని వినతి**

**ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు సీఎం రేవంత్ ఆహ్వానం.. ఆగాఖాన్ ఫౌండేషన్ కార్యక్రమాలపై ప్రశంసలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 15 మీడియా టుడే**
భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7 నుంచి నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దామని ప్రతిపాదించారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలట?సలో ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5 తండ్రి ఆగాఖాన్-4 మృతి పట్ల సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగాఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగాఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగాఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు.

**మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి**
మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈసీ, మూసీ నదుల సంగమ ప్రదేశం ఆక్రమణలకు గురికావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల



పునరుద్ధరణలో ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పగా.. దీనిపై ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5 ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కాగా, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దానిని 10శాతానికి పెంచుతామని అన్నారు. ఇందులో భాగంగా డిసెంబరు 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**విద్య, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ**
ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచ స్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు.. ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినట?సతోపాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయన్నారు. ఫ్యూచర్ సిటీలో ఆగాఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆగాఖాన్ ఫౌండేషన్ పాత్రను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ గుర్తు చేశారు.

## బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం..

## ధ్వజారోహణంతో తిరుమలలో వైభవంగా ప్రారంభం


**స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు**

**మాడవీధుల్లో పెద్దశేషుడిపై మలయప్ప చిద్విలాసం**

**నేడు చిన్నశేష, హంస వాహన సేవలు**

**తిరుమల, సెప్టెంబరు 15: మీడియా టుడే**
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం 6.21- 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద ఘోష మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేసిన అర్చక బృందం.. సకల దేవతామూర్తులు, అష్టదిక్పాలకులకు ఆహ్వానం పలికింది. దీంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్ప స్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తకోటిని కటాక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు 15వ సారి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేశ్ దంపతులతో కలిసి మంగళవారం సాయంత్రం తిరుమలలోని గాయత్రి విశ్రాంతి భవనానికి చేరుకుని కొంతసమయం విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం సంప్రదాయ వస్త్రధారణతో తొలుత బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ అర్చకులు చంద్రబాబు తలకు పరివట్టం చుట్టి శేషవస్త్రాన్ని మెడలో ధరింపజేశారు. ఆ తర్వాత నూతన పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని వస్త్రసమర్పణ చేశారు. అనంతరం టీటీడీ ముద్రించిన 2027 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను సీఎం ఆవిష్కరించారు. అక్కడినుంచి వాహన మండపానికి చేరుకుని పెద్దశేష వాహన సేవలో పాల్గొని ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు.

**నేడు ప్రారంభోత్సవాలు**



వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సీఎం చంద్రబాబు బుధవారం ప్రారంభిస్తారు. తిరుమలకు వచ్చే భక్తులందరికీ బీమా కల్పించేలా ఎల్ఐసీ సంస్థతో ఎంవోయూ చేసుకుని, 'నందకం' యాప్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత ముఖేశ్, అనంత్ అంబానీ విరాళంగా ఇచ్చిన 25 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునికీకరించిన ఎస్వీ మ్యూజియంను ప్రారంభిస్తారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా శ్రీవారి దర్శనం: సీఎం**
దేశంలో, ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైనా తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకోవాలని, ఆయన సాన్నిధ్యంలో కొంత సమయం గడపాలని ఆశిస్తారని చంద్రబాబు అన్నారు. భక్తులందరికీ ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించే విధంగా పాలకమండలి, టీటీడీ సిబ్బంది పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా 15వ సారి వచ్చి ప్రభుత్వం తరఫున లాంఛనాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు పడాలని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించేలా ఆశీర్వదించాలని శ్రీవారిని కోరుకున్నానని సీఎం తెలిపారు.

## యూపీఐపై చార్జీలు!

**వాణిజ్య లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వసూలు**

**రూ.2 వేల వరకు లావాదేవీలపై మినహాయింపు..**

**రూ.5 వేలపై రూ.20.. రూ.10 వేలకు రూ.40 చార్జీ**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: మీడియా టుడే**
దేశవ్యాప్తంగా యూపీఐ (ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ)పై చార్జీల బాదుడుకు రంగం సిద్ధమైంది. యూపీఐ ద్వారా చేసే రూ.2 వేలకు మించిన వాణిజ్య లావాదేవీలపై 0.4 ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్- వ్యాపారుల నుంచి వసూలు చేసే) చార్జీలు విధిస్తున్నట్టు ఎన్‌పీసీఐ (జాతీయ చెల్లింపుల కార్పొరేషన్) మంగళవారం ప్రకటించింది. అంటే చెల్లించే మొత్తం రూ.2 వేలు దాటితే.. మొదటి నుంచీ కూడా చార్జీ వర్తిస్తుంది. ఉదాహరణకు రూ.3 వేలకు రూ.12.. రూ.5 వేలకు రూ.20.. రూ.10 వేలకు రూ.40 చార్జీ పడుతుంది. అయితే వ్యక్తుల మధ్య యూపీఐ చెల్లింపులపై ఎలాంటి చార్జీలు ఉండబోవని.. కేవలం వాణిజ్య లావాదేవీలకు మాత్రమే ఈ చార్జీలు వర్తిస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. క్రెడిట్, డెబిట్‌కార్డులు, వ్యాలెట్లతో పోలిస్తే.. వాణిజ్య యూపీఐపై చార్జీలు చాలా తక్కువ అని పేర్కొంది. ఈ చార్జీల సొమ్మును బ్యాంకులు, చెల్లింపుల వ్యవస్థలలోని ఇతర భాగస్వాములకు పంచుతారని తెలిపింది. యూపీఐ యాప్ ప్రొవైడర్లు యూపీఐ లావాదేవీలపై ఎలాంటి నిర్వహణ, నిగూఢ చార్జీలు విధించవద్దని ఆదేశించింది. వ్యాపారులు యూపీఐ ఎండీఆర్ చార్జీల భారాన్ని వినియోగదారులపై వేయకుండా చూడాలని బ్యాంకులకు సూచించింది. వాణిజ్య యూపీఐ లావాదేవీలపై 0.4శాతం చొప్పున వసూలు చేసినా, గరిష్ఠంగా రూ.300 చార్జీ విధించింది. అంటే రూ.75వేలకుపైన ఎంత మొత్తం చెల్లించినా.. రూ.300 మాత్రమే ఎండీఆర్ చార్జీల కింద తీసుకుంటారు. ఇక రైల్వే, టెలికం, బీమా, ఇంధనం, వ్యవసాయ చెల్లింపులు, విద్యుత్, నీటి బిల్లులు, పైప్డ్ గ్యాస్ బిల్లులు వంటి కీలక రంగాలకు రూ.2వేలకు మించి చేసే చెల్లింపులకు ఒక్కో లావాదేవీపై రూ.5 చొప్పున చార్జీ వసూలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్, షేర్ల కొనుగోళ్లు, స్టాక్ బ్రోకర్లకు చేసే యూపీఐ చెల్లింపులపై 0.02 శాతం (గరిష్ఠంగా రూ.300) ఎండీఆర్ చార్జీలు విధించారు. అంటే సుమారు రూ.లక్షకు రూ.20 చార్జీ పడుతుంది. యూపీఐ ద్వారా నెలకు రూ.లక్ష లోపు చెల్లింపులు స్వీకరించే చిన్నవ్యాపారులకు ఎండీఆర్ చార్జీల నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. తద్వారా కేవలం 4శాతం వ్యాపార లావాదేవీలపైనే ఎండీఆర్ చార్జీల ప్రభావం పడుతుందని పేర్కొంది. చిన్న వ్యాపారులు యూపీఐ వినియోగించడాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని, యూపీఐ ఎండీఆర్ చార్జీల రూపంలో వసూలయ్యే సొమ్ములో 5శాతం ఆ నిధికి కేటాయిస్తామని వెల్లడించింది. ఎండీఆర్ చార్జీలు, పరిమితుల విధానం వచ్చే నెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.

**చెల్లింపుల చట్టసవరణపై నోటిఫికేషన్..**
కేంద్రం యూపీఐ చెల్లింపులపై చార్జీలు లేకుండా 2020 జనవరిలో జాతీయ చెల్లింపుల చట్టం-2007కు సవరణ చేసి సెక్షన్ 10ఏను చేర్చింది. యూపీఐ, రూపేకార్డు ద్వారా చేసే లావాదేవీలపై ఎండీఆర్ సహా ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష చార్జీలు విధించకూడదని పేర్కొంది. తాజా పార్లమెంటు సమావేశాల్లో ఆ చట్టాన్ని తిరిగి సవరించి, సెక్షన్ 10ఏకు మార్పులు చేసింది. చార్జీల మినహాయింపును రూ.2 వేలలోపు వాణిజ్య యూపీఐ, రూపేకార్డు లావాదేవీలకే పరిమితం చేసింది.

## ట్రంప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

**విదేశీ విద్యార్థులు, జర్నలిస్టు వీసాల**

**కాలపరిమితి ఆంక్షలపై అమెరికా ఫెడరల్ కోర్టు స్టే**

**భారతీయ విద్యార్థులకు ఊరట**

**గ్రీన్‌కార్డు నిరాకరణ నిబంధనపై 23 రాష్ట్రాల దావా**




**వాషింగ్టన్, సెప్టెంబరు 15: మీడియా టుడే**
అమెరికా వీసాల విధానంలో కొత్త పాలసీ తెచ్చిన డొనాల్డ్ ట్రంప్ సర్కార్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విదేశీ విద్యార్థులు, జర్నలిస్టులు, ఎక్స్చేంజ్ విజిటర్ల వీసాల కాలపరిమితిని తగ్గించే నిబంధనను ఫెడరల్ కోర్టు జడ్జి తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త నిబంధన మంగళవారం నుంచి అమల్లోకి రావాల్సి ఉండగా, ఒక్కరోజు ముందు సోమవారం మసాచుసెట్స్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎఫ్ డెన్నిస్ సేలర్ దానిపై స్టే విధించారు. కొత్త పాలసీ అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఉన్నత విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని రక్షించడానికే ఈ కొత్త పాలసీ తెచ్చామన్న ప్రభుత్వ వాదనను జడ్జి తిప్పికొట్టారు. కోర్టు తీర్పుతో అంతర్జాతీయ విద్యార్థులు, ముఖ్యంగా భారతీయులకు పెద్ద ఊరట నిచ్చినట్లు అయింది. విద్యార్థులు, ఎక్స్చేంజ్ విజిటర్ వీసాల కాలపరిమితిని నాలుగేళ్లకు, జర్నలిస్టుల వీసాలకు 240 రోజులకు కుదిస్తూ, చైనా జర్నలిస్టులకు 90 రోజుల అనుమతి మాత్రమే ఇస్తూ ట్రంప్ సర్కార్ జూలైలో కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. కాలపరిమితి పొడగింపు కోసం విద్యార్థులు, జర్నలిస్టులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి. ఆ పొడిగింపుపై నిర్ణయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) విచక్షణపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ డీహెచ్ఎస్ నిరాకరిస్తే దానిపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు. అయితే విద్యార్థులు తమ చదువు పూర్తయ్యే వరకు అమెరికాలో ఉండే అవకాశాన్ని పాత నిబంధన కల్పిస్తుంది. దీనికి చెల్లుచీటీ పాడాలని ట్రంప్ సర్కార్ భావించగా, కొత్త నిబంధన నిలిపివేయాలంటూ పలు ఉన్నత విద్యాసంస్థలు, కార్మిక సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. కోర్టు తీర్పు కేవలం ఫిర్యాదుదారులకే పరిమితం చేయాలని, అది దేశం మొత్తానికి అమలయ్యేలా ఉత్తర్వులు ఇవ్వద్దని ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. ఫిర్యాదుదారులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు 600 ఉండగా, దేశంలో 5 వేలకు పైగా ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయని జడ్జి పేర్కొన్నారు. ప్రాతినిధ్య పక్షాలకు మాత్రమే ఉపశమనం కలిగించాలంటే సమాంతర నియంత్రణ వ్యవస్థలు తీసుకురావడంతో పాటు పదేపదే పరస్పర విరుద్ధ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు.

**పబ్లిక్ చార్జ్‌పై 23 రాష్ట్రాల దావా**
కోర్టుల్లో ఎదురుదెబ్బలతో పాటు రాష్ట్రాల నుంచి కూడా ట్రంప్ సర్కార్ ఇమ్మిగ్రేషన్ నిర్ణయాలపై వ్యతిరేకత వస్తోంది. అమెరికా ప్రభుత్వ ప్రయోజనాలను (పబ్లిక్ చార్జ్) ఉపయోగించుకునే విదేశీయులకు గ్రీన్‌కార్డును నిరాకరించాలనే నిబంధనను వ్యతిరేకిస్తూ డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాతో సహా 23 రాష్ట్రాలు, ఆరు నగరాలు, కౌంటీలు ఉమ్మడిగా కోర్టులో దావావేశాయి. ట్రంప్ సర్కారు తీసుకొస్తున్న ఈ వివాదాస్పద పాలసీ శుక్రవారం నుంచి అమల్లోకి రావాల్సి ఉండగా, దానిని అడ్డుకుని, రద్దు చేయాలని కోరుతూ మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి.

# TPCC అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఘనంగా శుభాకాంక్షలు

**రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీభవన్‌లో మర్యాదపూర్వక భేటీ**

**పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో మహేష్ కుమార్ గౌడ్ కృషి అభినందనీయం: సామిడి గోపాల్ రెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తు న్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీకి బలమైన పునాది ఏర్పడేలా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

**పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక పాత్ర**

మహేష్ కుమార్ గౌడ్ నాయక త్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత ప్రజలకు చేరువ అవుతోందని సామిడి గోపాల్ రెడ్డి అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు పార్టీ బలోపేతానికి దోహదపడుతున్నాయని పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమ స్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

**ప్రతి కార్యకర్తకు సముచిత ప్రాధాన్యత కల్పించాలి**

పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు సముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సామిడి గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయడం ద్వారా రానున్న రోజుల్లో పార్టీకి మరింత ప్రజాదరణ లభించేలా నాయకత్వం ముందుకు సాగాలని ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

**భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి**

మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత సేవలందించాలని సామిడి గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌తో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై కూడా సామిడి గోపాల్ రెడ్డి చర్చించారు. రెండేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్‌కు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సామిడి గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

# గంగారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టై, షూల పంపిణీ

**ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ సూచించారు. గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ యూనిఫామ్, టై, షూలను గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంబంధిత సౌకర్యాలను వివరించి, వాటిని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నియోజక వర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు ఏర్పాటు చేయాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించే స్థాయికి ఎదగాలని, ఇందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందించి భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్, షూలు తదితర




సౌకర్యాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రవి, పద్మాదేవి, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, డ్వాక్రా గ్రూప్ సంఘం ప్రతినిధి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక సమావేశం: KLR

**సొసైటీ బ్యాంకు పదవుల్లో సామాజిక న్యాయం పాటించాలి -- కాంగ్రెస్ నేతలకు సూచన**

**గుమ్మడవెల్లి తండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన కిచ్చెన్న**

**తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నేతలతో ప్రత్యేక సమావేశం**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**

: మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని వివిధ కాలనీలు, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) సూచించారు. తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పదవులతో పాటు సొసైటీ బ్యాంకుల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్ల నియామకాల్లో సామాజిక న్యాయాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి అనుగుణంగా పార్టీ సీనియర్ నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు దామాషా ప్రకారం అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**కాలనీల సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశం**

బడంగ్‌పేట్, నాదర్‌గుల్, బాలాపూర్, మీర్‌పేట్, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్ తదితర డివిజన్ల పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఖూ= తెలిపారు. కాలనీల్లో ప్రధానంగా నెలకొన్న విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశానికి కాలనీ అధ్యక్షులు, ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులను కూడా ఆహ్వానించి సమస్యలను నేరుగా తెలుసుకుంటామని వెల్లడించారు.

**గుమ్మడవెల్లి తండాలో తాగునీటి సమస్యపై స్పందన**



కందుకూరు మండలం గుమ్మడవెల్లి తండాలో తాగునీటి సమస్యను స్థానికులు ఖూ= దృష్టికి తీసుకురాగా, సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులతో ఆయన ఫోన్‌లో మాట్లా డారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అదేవిధంగా గ్రామాల్లో రోడ్ల వెడల్పు, మరమ్మతుల పనులకు విద్యుత్ స్తంభాలు అడ్డంకిగా మారుతున్న విషయాన్ని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఖూ= దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఘనంగా మొదటి పూజ

**వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**



: మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌లో ప్రతిష్ఠించిన ప్రసిద్ధ భారీ గణనాథుడి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ప్రతిష్ఠాపన అనంతరం నిర్వహించిన మొదటి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొంది. గణపతి బప్పా మోరియా నినాదాలతో బాలాపూర్ ప్రాంతం మార్మోగింది.

**బాలాపూర్ గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. అంచెలంచెలుగా ఖ్యాతిని పొందుతూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలాపూర్ భారీ గణనాథుడి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని మొదటి పూజలో భాగస్వామ్యం కావడం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తున్నానని అన్నారు. వినాయక చవితి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆమె హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి**

ప్రతి సంవత్సరం బాలాపూర్ భారీ గణనాథుడిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా శాంతిభద్రతలు, తాగునీటి వసతి, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులను కోరారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలు ముందుగానే చేపట్టాలని సూచించారు. బాలాపూర్ భారీ గణనాథుడి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి సభ్యులు, నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు.

**పాల్గొన్న నాయకులు, ఉత్సవ సమితి సభ్యులు**

ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, బాలాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీష్, జూకంటి సురేష్ గౌడ్, కొప్పుల రాజు, మున్నా, అరవింద్ గౌడ్, సుమంత్ రెడ్డి, విజయ్, రిథున్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సబితా ఇంద్రారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్న లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అజయ్

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ (ఐఎన్‌సీ) ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రెడ్డిగళ్ల అజయ్ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ లికిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=)లిను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి తనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రెడ్డిగళ్ల అజయ్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని అజయ్ తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా లికిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=)లిను కలిసి ఆశీస్సులు తీసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఐఎన్‌సీ జనరల్ సెక్రటరీ రెడ్డిగళ్ల అజయ్ తెలిపారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేశ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ గణనాథుని దర్శనానికి ఆహ్వానం**

**- పీసీసీ అధ్యక్షుడిగా రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు**


**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ గారిని మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ గారు రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలాపూర్‌లో ప్రతిష్ఠించిన భారీ గణనాథుని దర్శనానికి మహేశ్ కుమార్ గౌడ్ గారిని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాల విశిష్టతను, ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాల వివరాలను ఆయనకు వివరించి, గణనాథుని దర్శనానికి విచ్చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ గారు పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ డివిజన్ అధ్యక్షులు నిరుడు శ్రీరాములు, గిరికటి కృష్ణంరాజు గౌడ్, తూళ్ళ నరహరి గౌడ్, ఉమేష్, డి. రవికుమార్, జె. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ లోన్ డబ్బులు చెల్లించలేదని గ్రామపంచాయతీకి నోటీస్

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 15):**



అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామపంచాయతీ మూడేళ్ల బ్యాంక్ లోన్ ద్వారా ట్రాక్టర్ కొనుగోలు చేశారు లోన్ డబ్బులు చెల్లించకపోవడంతోఎస్బిఐబ్యాంకువారుమంగళవారం గ్రామపంచాయతీకి నోటీసులు జారీ చేశారు. దీంతో 1,5,834, రూపాయలు, 1,31,162, రూపాయలు 67,594, రూపాయలు 21, 722, వచ్చిన నిధుల నుంచి బ్యాంకు రూపంలో ఇచ్చినట్లు సర్పంచ్ సంతోష్ కుమార్ రెడ్డి తెలిపారు.

# జిల్లెలగూడలో భక్తులకు ఉచిత మట్టి వినాయకుల పంపిణీ

**శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆధ్వర్యంలో**

**పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లెలగూడలోని శ్రీ సత్య సాయి నగర్ కాలనీలో భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం ఫౌండర్ చైర్మన్ తులసి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద సంఖ్యలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని నిర్వాహకులు భక్తులకు సూచించారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున, పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి కుటుంబం భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచితంగా మట్టి వినాయకులను అందించడం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించడంతో పాటు సంప్రదాయ పద్ధతులను ప్రోత్సహిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు దేవాలయ నిర్వాహకులు, భక్తులు మరియు స్థానికులు సహకరించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతోఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను సూర్యాపేట మీదుగా కొనసాగించాలి

**సూర్యాపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు.**



సూర్యాపేట, సెప్టెంబర్ 15 (మీడియా టుడే)

బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేసి, సూర్యాపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న 33వ రోజు రిలే నిరాహార దీక్షలో తెలంగాణ యువజన సంఘం, లంబాడీ విద్యార్థి సేన నాయకులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన అనంతుల మధు మాట్లాడుతూ.. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ కోసం మొదటి అలైన్‌మెంట్‌ను కొనసాగించాలనే డిమాండ్‌తో గత 58 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే లైన్ సాధనకు చర్యలు తీసుకోవాలని కోరారు. సూర్యాపేటకు రైల్వే లైన్ రావడం ద్వారా జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్, రైల్వే స్టేషన్ సాధించే వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు శివకుమార్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు దేవిడ్‌కుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించి రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో లంబాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ హరీష్ నాయక్, ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్న నాయక్, రాష్ట్ర నాయకులు ధరావత్ రవి నాయక్, సపావత్ పవన్ నాయక్, ధరావత్ లక్ష్మణ్, బీజేపీ నాయకులు ధరావత్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా వినాయక పూజలు




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 15: రామన్నపేట, ప్రతినిధి

రామన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం వినాయక చవితి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్ఐ గోపతి సతీష్, ఏఎస్ఐ సురేందర్, హెడ్ కానిస్టేబుల్ కమలాకర్ రెడ్డి, సిబ్బంది స్వామి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.

## వెల్మకన్నలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కౌడిపల్లి, మీడియా టుడే సెప్టెంబర్ 15:




వెల్మకన్న గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ తన కుమార్తె హర్షిక జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. వెల్మకన్న గ్రామంలోని సీపీఎస్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శోభారాణి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరోజన, మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, ఉపసర్పంచ్ ప్రభు, రవి సాగర్, వార్డు సభ్యులు వహీదా బేగం, రజాక్, కుమ్మరి చంద్రకళ, వెంకటేశం, గణేష్, శత్రు, వడ్ల నాగభూషణం, అబ్దుల్, అశోక్, సాయి గౌడ్, నలువాల సతీష్ కుమార్, వెంకటేశం, కర్ణం కుమ్మరి శ్రీనివాస్, వెంకటయ్య రెడ్డి, జంగిటి వెంకటేశం, గుడ్సాబ్, నలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటవేసి40రోజులుకావస్తున్న రైతుకుఅందనియూరియాకట్టలు

**రైతులకుశాపంగామారినయూరియాయాప్**

**ఆన్లైన్ సిస్టంలేకుండానే రైతులకుఎరువులుఅందించాలి**

**నేలకొండపల్లిమండలరైతుసంఘంనాయకుడుఎడ్లతిరపారావు**



నేలకొండపల్లి సెప్టెంబర్ 15 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లిమండలంలోనిరై తులువరిపంటవేసిదాదాపు 40రోజులుకావస్తున్నకేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చెయ్యటం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని. నేలకొండపల్లి మండల రైతు సంఘం నాయకుడు ఎడ్ల తిరప్పారావుతీవ్ర ఆవేదనవ్యక్తంచేశారు. మంగళవారం నేలకొండపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ .ప్రభుత్వం యూరియా యాప్ పెట్టడం వల్ల చదువు రాని రైతులు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు. కవులు రైతులు యూరియా యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవటం రాక అవస్థలు పడుతున్నారని తిరపారావు చెప్పారు. ఏలినో ప్రభావంవల్లపంటలు కొంతమందిరైతులు వేయలేక పోయారనిఅం యినారైతులందరికీప్రభుత్వంయూరియాసౌకర్యంకల్పిస్తుందన్నారు. కావునపంటలువేసినరైతు లకుయూరియాఅందట్లేదనిఆయనపేర్కొన్నారు. ఈవిషయమైవ్యవసాయశాఖఅధికారులనుఅ డిగితేవారుపట్టించుకోవట్లేదనిఆయనచెప్పారు. ఇప్పటికే మండలంలో రైతులు పంటవేసిదాదాపు 40రోజులుకా వస్తున్నావ్యవసాయ శాఖఅధికారుల వద్ద ఏ గ్రామంలో ఎంత మందిరైతులువరిసాగు చేస్తున్నారో. ఎంతమంది రైతులు పత్తి సాగు చేస్తున్నారో అనే వివరాలులేవనిఆయనఆవేదన వ్యక్తంచేశారు. ఈరోజుకివ్యవసాయ అధికారుల వద్దఏ భూమి ఏ పంట వేశారనే ఖచ్చితమైన లెక్కలు లేవని. అధికారుల నిర్లక్ష్యం వల్లనే నేడు వరిసాగు చేస్తున్న రైతులకు ఎరువులు అందకుండా బీడు భూములకు యూరియాకట్టలుఅందుతున్నాయ వంట వేసినటువం టిభూములకుఇంత వరకుయూరియా కట్టలుఅందే పరిస్థితిలేదని ఆయనఆవేదనవ్యక్తంచేశారు. ఇప్పటికైనాప్రభుత్వాలు అధికారులు స్పందించి పంట వేసిన రైతులకు యూరయా అందేలా చర్యలుతీసుకోవాలని తిరపారావు డిమాండ్. చేశారు.

# బడంగ్‌పేట్‌లో ఘనంగా మహా గణనాథుని పూజా కార్యక్రమం

**శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కౌశిక్ రెడ్డి**









బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బడంగ్‌పేట్‌లోని శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కౌశిక్ రెడ్డి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శ్రీ వీరాంజనేయ భక్త సమాజం కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుం బంలో సుఖశాంతులు, ఆనందం, ఐశ్వర్యం నెలకొనాలని, ప్రజల జీవితాల్లోని కష్టాలు, సమస్యలు, విఘ్నాలు తొలగిపోయి మంచి రోజులు రావాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాకుండా ప్రజల్లో భక్తిభావం, ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే కార్యక్రమాలు అని వారు పేర్కొన్నారు. ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.

**భక్తులతో కిక్కిరిసిన పూజా ప్రాంగణం**

మహా గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమానికి స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పూజా ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం అధ్యక్షులు సామ బాబు, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లక్కీ కృష్ణారెడ్డి, కర్రె బల్వంత్, శ్రీనివాస్ రాజ్, గట్టు మహిపాల్, పెద్దబావి మహేందర్ రెడ్డి, పుట్టగళ్ల సంతోష్, బాలేష్, సాయి కుమార్, చిత్రం సాయి, గీతా గాయత్రి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీ వీరాంజనేయ భక్త సమాజం కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణనాథుడి ఆశీస్సులతో బడంగ్‌పేట్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# నిర్మల్ కొయ్య బొమ్మల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం.. పుష్కరాల్లో విక్రయాలు, ప్రదర్శనకు స్టాళ్లు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) సెప్టెంబర్ 15, 2026

నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల చరిత్ర, తయారీ విధానం, మార్కెటింగ్, కళాకారుల పరిస్థితి, పొనికి కర్ర లభ్యత తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కళ ద్వారా నిర్మల్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి ప్రధానంగా ఉపయోగించే పొనికి చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను నిర్మల్ కొయ్య బొమ్మల మార్కెటింగ్‌కు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాసరలో రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్య బొమ్మల కళ అభివృద్ధి, కళాకారులకు మరింత ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలనలో డీపీవో శ్రీనివాస్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ రాజు, అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా: ముధోల్: (మీడియా టుడే)¬ ఎప్టెంబర్ 15, 2026

విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ముధోల్ కేజీబీవీను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను నిరంతరం పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బందికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అన్ని పూటల మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి పొందేలా చర్యలు తీసుకోవాల న్నారు. అన్ని తరగతులకు సంబంధించిన సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే ప్రణాళిక ప్రకారం వారిని సిద్ధం చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, రోజువారిగా అందిస్తున్న భోజనం, వసతి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి పలు లెక్కలను బోర్డుపై విద్యార్థులతో చేయించి, లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. ఏ సబ్జెక్టులో అయినా ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సమీపంలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న పాఠశాల భవంతిని కలెక్టర్ పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి భవనాన్ని వినియోగానికి తేవాలని తెలిపారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదపుర్ లో 78వ తెలంగాణ రైతాంగ సాయుధ

# పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి.

**నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత భారత కమ్యూనిస్టు -పార్టీ సిపిఐ దే.**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి.**

**సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**



చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15

భూమి భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం 1947లో చేసిన ప్రజా పోరాటలతో నిజాం నవాబు భూస్వాముల ఆగడాలను ఎండగట్టి లక్షలాది ఏకరాల భూములను పేదలకు పెంచేందుకు సాగిన విరోచిత పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధులను స్మరించుకుంటూ ప్రతి ఏటా సాగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరుగుతున్న సందర్భంగా మంగళవారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమలు భవన్ వద్ద నుండి ప్రారంభమయ్యే ర్యాలీ మల్లేచేట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ కూడలి మీదుగా నాగారం మహ్మదపుర్ లో రజాకారు ముకలు చేసిన ఎన్ కౌంటర్ లో అసువులు బాసిన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి మరో 10 మంది అమరుల స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సినియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాలా సిపిఐ కార్యదర్శులు మంద పవన్, పంజాల శ్రీనివాస్, కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ మూడు జిల్లాల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలాల కార్యదర్శులు నియోజకవర్గ సిపిఐ నాయకులు హాజరౌతున్నారని సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు,,,ప్రజా సంఘాలు నాయకులు, మహిళాలు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు, సానుభూతి పరులు, రైతులు, కూలీలు, కార్మికులు, హజరై తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ కోరారు.

# మేధో క్షయంపై గీతంలో చర్చాగోష్ఠి

**వక్తలుగా పాల్గొన్న డాక్టర్ రథిన్ రాయ్, డాక్టర్ సుప్రీ రంజన్, సుర్వేష్ ప్రతాప్ సింగ్**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 15 :**
'మేధో క్షయం రాజకీయాలను కలిసినప్పుడు: బొద్దింక జనతా పార్టీ కథ' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్), హైదరాబాదులోని రాజనీతి శాస్త్ర విభాగం సెప్టెంబరు 15న ఆలోచన రేకెత్తించే చర్చాగోష్ఠిని నిర్వహించింది. ప్రముఖ ఆర్థికవేత్త, జీఎస్ హెచ్ఎస్ డీన్ అయిన డాక్టర్ రథిన్ రాయ్ తో పాటు, రాజనీతి శాస్త్ర విభాగంలోని అధ్యాపకులైన డాక్టర్ సుప్రీ రంజన్, సుర్వేష్ ప్రతాప్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువ తరాలలో మారుతున్న రాజకీయ ఆకాంక్షలు, ఆర్థిక చైతన్యం, సామాజిక ఐక్యత, సాంకేతిక పరివర్తన, నిరసన ఉద్యమాలు, యువత-రాజకీయాల మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధం వంటి అంశాలను వక్తలు విశ్లేషించారు. డాక్టర్ రాయ్, శ్రేయస్సు, అసమానతల యొక్క మారుతున్న నమూనాలపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, అభివృద్ధి చెందుతున్న రాజకీయ ఉద్యమాలను తీర్చిదిద్దడంలో ప్రతిఘటన, వీధి రాజకీయాలు, సాంకేతికత, యువత ఆకాంక్షల పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. డాక్టర్ సుప్రీ రంజన్ భారతదేశంలో, ముఖ్యంగా సరళీకరణ అనంతర కాలంలో యువజన ఉద్యమాల పరివర్తన గురించి, అలాగే ప్రతిభ, పరీక్షా పత్రాల లీకులు, వ్యవస్థాగత అసమానతలు వంటి సమస్యల వల్ల ఎదురయ్యే సవాళ్ల గురించి చర్చించారు. సుర్వేష్ ప్రతాప్ సింగ్ సాంస్కృతిక పునరుత్థానం, ఆర్థిక చైతన్యం, ప్రజా ప్రదేశాలు, వీధి స్థాయి భాగస్వామ్యంలో వేళ్లూనుకున్న ఒక ప్రక్రియగా ప్రజాస్వామ్యం అనే భావనపై మాట్లాడారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన పలు సందేహాలకు తగ్గ జవాబులిచ్చి వక్తలు ఆకట్టుకున్నారు. డాక్టర్ మయాంక్ మిశ్రా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# గీతంలో ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 15 :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సెప్టెంబరు 15న మినీ హ్యాకథాన్, ఆటలు, ఆసక్తికరమైన కార్యక్రమాలతో ఇంజనీర్ల దినోత్సవం 2026ను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. భారతదేశపు అత్యంత ప్రసిద్ధ ఇంజనీర్లలో ఒకరు; నీటిపారుదల, నీటి నిర్వహణ, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి రంగాలలో మార్గదర్శకుడైన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా సెప్టెంబరు 15న ఇంజనీర్ల దినోత్సవాన్ని పాటిస్తారు. ఈ సందర్భంగా, గీతం నాయకత్వం ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించింది. ఆవిష్కరణలు, సాంకేతికత, సుస్థిర పరిష్కారాల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఇంజనీర్ల కీలక పాత్రను ఈ వేడుకలు చాటి చెప్పాయి. ఆవిష్కరణలను సుస్థిరతతో, సాంకేతికతను మానవత్వంతో, నైపుణ్యాన్ని సామాజిక బాధ్యతతో మేలవించే బాధ్యతాయుతమైన ఇంజనీర్లుగా ఎదిగి, సర్ ఎం. విశ్వేశ్వరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రోత్సహించింది. మరింత వినూత్నమైన, సుస్థిరమైన,



స్థితిస్థాపకమైన, సమ్మిళిత భారతదేశానికి దోహదపడే పరిష్కారాలను సృష్టించడం కొనసాగించాలని యువ ఇంజనీర్లకు సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.


## తాంసి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**-సర్వసభ్యసమావేశంలో ఏఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 15**
తాంసి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని సర్వసభ్య సమావేశంలో ఆదిలాబాద్ ఏఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళ వారం తాంసి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయ, వైద్యం, ప్రాథమిక విద్య మరియు వివిధ సంక్షేమ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ డీసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ఆత్మ చైర్మన్ కౌడాల నారాయణ, స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి,తహశీల్దార్ గణేష్ ,సర్పంచులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవన్ రావు పెట్‌లో ఘనగా శ్రీ గణేష్ ఉత్సవ అఖండ హరినామ సప్తహా ఉత్సవాలు ప్రారంభం



నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్ గ్రామంలో శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ గణేశ్ ఉత్సవ అఖండ హరినామ సప్తహా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 16 నుంచి 24వ తేదీ వరకు అఖండ హరినామ సప్తాహ హరిభక్త పారాయణ్ శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గారిచే నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతిరోజూ భజనలు, కీర్తనలు, ప్రవచనాలు, హరి జాగరణ, కాకడ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 22న ఏకాదశి సందర్భంగా 1,000 మంది భక్తులతో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడంతో పాటు సద్గురు సంగ్రామ్ మహారాజ్ ప్రవచనం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23న శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, శ్రీ అవధూత్ మహారాజ్‌ల ఆధ్వర్యంలో గాథాపూజ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు.అదేవిధంగా సెప్టెంబర్ 25న శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ వ్రతాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి 8 గంటలకు గణేశ్ నిమజ్జనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఆధ్యాత్మిక ప్రవచకులు, కీర్తనకారులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని అనంతశయన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు భజన మండలి నిర్వాహకులు కోరారు.

## కలాల్ కల్చర్ రాష్ట్ర ఇంచార్జ్‌గా కప్పల రవికుమార్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 15:రామన్నపేట,ప్రతినిధి**
అఖిల భారత 'కలాల్ కల్చర్' సంస్థలో కీలక నియామకాలు వెలువడ్డాయి.జాతీయ అధ్యక్షులు జయ నారాయణ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నియామకాల్లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్‌గా మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ అధికారికంగా నియమితులయ్యారు.ఈ మేరకు సంస్థ అధివర్గం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసింది.ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ఇంచార్జ్ కప్పల రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ నేటి నుంచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టబోతుండటం తనకు అత్యంత సంతోషాన్నిస్తోందని ఆయన పేర్కొన్నారు.సంస్థ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ఏపీలో కలాల్ కల్చర్ బలోపేతానికి,గౌడ వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు.ఈ ప్రత్యేక సందర్భంలో రవికుమార్ గౌడ్ భారతదేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 18 కోట్ల 70 లక్షల మంది గౌడ వర్గస్తులకు,అలాగే కలాల్ కల్చర్ సభ్యులందరికీ హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహకారంతో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి- పాలకీ సురేష్



**కోదాడ,సెప్టెంబర్ 15 (మీడియా టుడే):-**
కోదాడ పట్టణంలో సి సి రెడ్డి పాఠశాలలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను దోరకుంట గ్రామానికి చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులందరు ఆన్‌లైన్ ద్వారా ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, మెగా జాబ్ మేళాకు హాజరయ్యేలా చూడాలని గ్రామ ప్రజలకు సూచించారు. వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామంలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఎలాంటి ఆలస్యం చేయకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, ఈ నెల 19న కోదాడలో జరిగే మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందాలని సర్పంచ్ పాలకీ సురేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న నల్ల కృష్ణకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 15:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నల్ల కృష్ణ ని పరామర్శించి రూ.5000/- ఆర్థికసహాయం అందచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి,మాజీ సర్పంచ్ కాటపెల్లి సిద్దమ్మ యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య,ఈర్లపల్లి మల్లేశం,మందడి శ్రీధర్ రెడ్డి చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా,మాజీ వార్డ్ సభ్యులు ఈర్లపల్లి రమేష్,గోళ్లేపల్లి యాదయ్య,రాధారపు మల్లేశం,నల్ల మల్లయ్య,భువనగిరి శ్రీను,చిన్నపాక సురేష్, మల్లం మల్లేశం,పుట్టల బాలకృష్ణ, మేడి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పెంటా రెడ్డి కాలనీలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**- కమిటీ చైర్మన్ తలారి మధు సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు**

**- శాలువాలతో అతిథులకు సత్కారం.. భారీగా పాల్గొన్న కాలనీవాసులు**



**ఉప్పల్, సెప్టెంబర్ 15(మీడియా టుడే)**
పెంటా రెడ్డి కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ తలారి మధు సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షుడు కిషోర్ గౌడ్, చెంగిచెర్ల కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, 28వ వార్డు మాజీ కార్పొరేటర్ చీరాల నరసింహ హాజరయ్యారు. వారిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కనకయ్య, వైస్ చైర్మన్ ముత్యమాచారి, రామకృష్ణ రాజు, సంపత్ రెడ్డి, టీవీఎస్ఎస్ ప్రసాద్, డీఎల్ గిరి, అజయ్, అరుణ్ తదితరులతో పాటు కాలనీవాసులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీలకుఆర్థిస్వేచ్ఛపైహర్షం

**అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్**



**నేలకొండపల్లి సెప్టెంబర్ 15 మీడియా టుడే ప్రతినిధి**
పంచాయతీరాజ్ చట్టం2018 సెక్షన్ 70(3) సవరణకు తెలంగాణ రాష్ట్రఅసెంబ్లీ ఆమోదం లభించడంపై. అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్ , హర్షం ప్రకటించారు.ఈ సవరణతో గ్రామపంచాయతీల అభివృద్ధి వేగవంతమై, స్థానిక సమస్యలకు త్వరగాపరిష్కారం లభిస్తుందని మదర్ సాబ్ అన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు సందడిగా బీఎస్పీ నేతల వేడుకలు

**- నర్సింగరావు, అనిత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 15:**



వినాయక చవితి సందర్భంగా నాచారంలో వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. బీఎస్పీ ఉప్పల్ అధ్యక్షుడు మింద్రాల నర్సింగ్‌రావు, నాచారం అధ్యక్షురాలు మింద్రాల అనిత పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహిం చారు. ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్వామి, కోని శ్రీను, కిరణ్, భాస్కర్, అఖిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.

## కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే

**కోదాడ, సెప్టెంబర్ 15 (మీడియా టుడే)-:**



విద్యార్థులు సాంకేతిక విద్యలో రాణించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆశయాలను సాధించాలని కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ రిప్రెసెంటేటివ్ నీలా బిందు పావని అన్నారు. కిట్స్ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే ను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. భారతదేశంలో నేటికీ చెక్కుచెదరని ఆనకట్టలు,వంతెనలు కట్టి భావిభారత ఇంజనీర్లకు స్ఫూర్తిని ఇచ్చిన మహనీయుడు విశ్వేశ్వరయ్య అని అతని మేధాశక్తిని స్మరించారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యం కల్పిస్తున్నసదుపాయాలను సద్వినియోగం చేసుకొని భావి భారత ఇంజనీర్లుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, కళాశాల డైరెక్టర్ ఉమారాణి, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, , స్రవంతి, శివాజి, లక్ష్మణ్ అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కోదాడకు బుల్లెట్ రైలు మార్గం వేస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది



**కోదాడ, సెప్టెంబర్ 15 (మీడియా టుడే)–:** బుల్లెట్ రైలు మార్గం కోదాడ మీదిగా వెళ్లినట్లయితే కోదాడ పట్టణం పరిసర ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని బుల్లెట్ రైలు సాధన సమితి నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో కనగాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన బుల్లెట్ రైలు సాధన సమితి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముందుగా అఖిలపక్ష నాయకులతో రైలు సాధన సమితి కమిటీని ఏర్పాటు చేయాలని దీనివలన కార్యచరణ రూపొందించుకోవడానికి మార్గం సులభతరం అవుతుందని తెలిపారు . అలాగే ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో సాధన సమితి కమిటీ ఇచ్చిన పిలుపును అందుకొని ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా కోదాడ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అభివృద్ధి రవాణా సౌకర్యాలు, ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ -- సూర్యాపేట -- కోదాడ -- విజయవాడ -- చెన్నై మార్గంలో బుల్లెట్ ట్రైన్‌ను కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిలు చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ ప్రాంతం ద్వారా బుల్లెట్ ట్రైన్ అనుసంధానం జరిగితే కోదాడతో పాటు సూర్యాపేట జిల్లా ప్రజలకు విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారం, పరిశ్రమలు మరియు పెట్టుబడుల పరంగా ఎంతో ప్రయోజనం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు .బుల్లెట్ రైలు మార్గం వచ్చినట్లయితే హైదరాబాద్--కోదాడ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి, భవిష్యత్‌లో కోదాడను ఒక ముఖ్యమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఉద్యమాలు నిర్వహించాలని ఐక్యమత్యంతో ఉద్యమాలు నిర్వహించి కోదాడకి బుల్లెట్ రైలు మార్గాన్ని సాధించుకోవచ్చని వక్తలు అభిప్రాయాలను వెల్లడించారు కనగాల నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓరుగంటి ప్రభాకర్ రావు పైడిమర్రి వెంకటనారాయణ ఇమ్మడి రమేష్ నూనె సులోచన, పాలూరి సత్యనారాయణ బొలిశెట్టి కృష్ణయ్య, జూలకంటి శ్రీనివాసరావు, కర్రి సుబ్బారావు, చింతబాబుమాదిగ,పసుపులేటి రామా రావుపగిడి రామారావు, అంబడికర్ర శ్రీనివాసరావు కట్టా సతీష్,ఘూమాశ్రీనివాసరావు,, చిలుకూరు శ్రీనివాసరావు, రాకేష్ రెడ్డి, సైదా నాయక్, వెంకటరెడ్డి, శ్రీహరి, వాణిజ్య వ్యాపార సంఘాలు ప్రతినిధులు కుల సంఘాలు ప్రతినిధులు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# రాజన్న ప్రసాదంగా కోడెల పంపిణీ

### భక్తులు పాలు మరవని చిన్న కోడెలను సమర్పించవద్దు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15:** రైతులకు రాజన్న ప్రసాదంగా కోడెలను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెలను సన్న, చిన్నకారు రైతులకు రాజన్న ప్రసాదంగా అందించే కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు కోడెలను అందజేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే తండ్రిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజన్నకు కోడె మొక్కు చెల్లించడం విశిష్టమైన సంప్రదాయ మన్నారుకోడెలను గతంలో స్వచ్ఛంద సంస్థలకు అందించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని,ఈనేపథ్యంలో నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు అందించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మరింత పద్ధతిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు వివరించారు.

**కోడెలను సంరక్షించాలి**

రైతులు రాజన్న ప్రసాదంగా భావించి, తమ బిడ్డలను ఎలా చూసుకుంటారో అలాగే కోడెలను సంరక్షించాలని కోరారు. కోడెల సంరక్షణపై దేవాదాయ, పశు సంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. కోడెలను అక్రమంగా తరలించడం లేదా ఇతర మార్గాల్లో వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పాలు మరవని కోడెలను ఇవ్వకూడదు**

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు పాలు మరువని కోడెలను ఇవ్వకూడదని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. చిన్న కోడెలను దూర ప్రాంతాల నుంచి తరలించడం, ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే జెర్సీ జాతి కోడెలు కూడా ఇవ్వద్దని సూచించారు. ఎదిగిన, ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు.

**కోడెలకు నాణ్యమైన దాణా, వైద్య సేవలు**

కోడెలకు ఆరోగ్య సమస్యలు రాకుండా టీకాలు, వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన పోషకా హారం, దాణా అందించేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు.

**45 ఎకరాల్లో అధునాతన గోశాల**

శ్రావణ మాసంలోని ఒక సోమవారం రోజున తొలిసారిగా 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయమయ్యాయని, స్వామివారికి వివిధ మొక్కుల టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. రాజన్నపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి వద్ద అధునాతన గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో, అదే తరహాలో వేములవాడ లోనూ గోశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. వేములవాడ పరిధిలో 45 ఎకరాల స్థలాన్నిగుర్తించినట్లు తెలిపారు. గోశాల పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయానికి ప్రత్యేకంగా ఒక వెటర్నరీ వైద్యుడిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించి దేవస్థానం ఈఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలో చర్చించి అధికారికంగా ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. త్వరలోనే నియమిస్తామని వివరించారు. అనారోగ్యానికి గురైన కోడెలను దూరంగా ఉంచి అవసరమైన వైద్యం అందించేందుకు ఎకరం స్థలాన్ని వినియోగించనున్నట్లు వివరించారు. భక్తులు ఆలయంలో నిజ కోడెను సమర్పించే అవకాశం ఉందని, ఆలయ అధికారులను సంప్రదించి.. నిర్ణీత రుసుం చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

**భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరాలు**

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ అధికారులతో చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

**రూ.250 కోట్లకు పైగా కేటాయింపు**

భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనాలు, వసతులు, మొక్కులు చెల్లించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మొత్తంగా రూ.250 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.



**అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ : జిల్లా కలెక్టర్**

భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో సంరక్షిస్తూ, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి కోడెల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా, ప్రెస్ నోట్ జారీ చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, భూమి, పశువుల సంరక్షణకు అవసరమైన ఆహారం, నీరు, మేత అందించే సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగతంగా పరిశీలించి కోడెలను అందిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో లేదా బలహీన స్థితిలో ఉన్న కోడెలను చివరి దశలో గోశాలకు తీసుకురావడం వల్ల వాటిని సంరక్షించడం కష్టమవుతుందని తెలిపారు.అత్యంత దయనీయ స్థితిలో ఉన్న కోడెలను గోశాలలో వదిలివెళ్లకుండా, ముందుగా గోశాల నిర్వాహకులను సంప్రదించి అధికారికంగా అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కోడెలను పలువురు భక్తులు చివరి దశలో తీసుకొచ్చి వదిలివెళ్తున్న పరిస్థితులు ఇటీవల ఆలయ ఈఓ, పశు సంవర్ధక శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఆలయ అధికారుల సూచన మేరకు కోడెలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ రాకేశ్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్, పలువురు కౌన్సిలర్లు, ఏఓలు, పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్క్రీనింగ్ కార్య క్రమాన్ని పర్యవేక్షించిన డిఎంఎచ్ ఓ



**వరంగల్, సెప్టెంబర్ 15 (మీడియా టుడే):** వరంగల్ నగరంలోని కాశీబుగ్గలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నరేంద్రనగర్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల కంటి పరీక్షల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, డిప్యూటీ డి ఎమ్ ఎచ్ ఓ /పి ఓ(సి ఎచ్ ఐ) డా. ఐ. ప్రకాష్ తో కలిసి మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షల స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించి, కార్యక్రమం అమలు తీరుపై సంబంధిత వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా కంటి పరీక్షలకు గురిచేయాలని, దృష్టి లోపాలు లేదా ఇతర నేత్ర సంబంధిత సమస్యలు గుర్తించిన విద్యార్థులను తదుపరి పరీక్షలు మరియు అవసరమైన చికిత్స కోసం సంబంధిత నేత్ర వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని డి ఎం ఎచ్ ఓ సూచించారు. అలాగే స్క్రీనింగ్‌కు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు, గుర్తించిన కేసులపై తదుపరి ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాల మేరకు సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల ఐ స్క్రీనింగ్ కార్య క్రమం ను విజయవంతంగా అమలు చేసేందుకు ఆర్ బి ఎస్ కె వైద్య అధికారులు, ఆప్టోమిస్ట్ లు , వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు మరియు చికిత్స అందించడం ద్వారా వారి దృష్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, విద్యాభ్యాసంపై దృష్టి లోపాల ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె వైద్యులు డా. శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు, ఆర్ బి ఎస్ కె సిబ్బంది, ఆప్టోమిస్ట్ లు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తిలో ఉన్నతంగా రాణించాలి




**సూర్యాపేట / హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15. మీడియా టుడే :** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, యరగాని సోనీ నాంపల్లి కోర్టులో పనిచేస్తూ కాళోజీ నంది అవార్డు అందుకున్న సందర్భంగా మాజీ పిఏసీఎస్ ఛైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ... న్యాయవాద వృత్తిలో అవసరమైన వారికి న్యాయ సేవలు అందిస్తూ, ఆ వృత్తిలో ఉన్నతంగా రాణిస్తూ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ వీరారెడ్డి, కౌన్సిలర్స్ ఎరగాని సుష్మా మురళీ, బెల్లంకొండ లలిత శ్రీనివాస్, నాయకులు ఎండి అజీజ్ పాషా, దొంతగాని నాగేశ్వర్ రావు, యరగాని సత్యనారాయణ, కుమార్, వట్టికూటి వెంకటేశ్వర్లు, మహేష్, యరగాని శివకుమార్ , రామ్మూర్తి, జయమ్మ, ఉమా, పద్మ, యశోద, రామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా "ఇంజనీర్స్ డే ". వేడుకలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 15 :** భారతదేశ ప్రముఖ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే సందర్భంగా కరీంనగర్ లో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137–ూ, కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. వాసుదేవా హాస్పిటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, అల్లాడి ఆనంద్ కుమార్, శ్రీరాముల శ్రీనివాస్లను శాలువా, మెమంటో మరియు వాచ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా హైడ్రాలిక్ డ్యామ్ గేట్ల రూపకల్పనలో ఆయన ప్రతిభను, హైదరాబాద్‌లో మూసీ నది వరదల నివారణకు ఆయన అందించిన ఇంజనీరింగ్ పరిష్కారాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్–2 సాగర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ పి ఆర్వో పుల్లాల శ్యామ్, సిద్దిపేట డి ఎస్పీ సదన్ కుమార్ , ఎల్లైసి రత్నమాల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలిపారు.

# నర్సంపేట బట్టల వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకాంబ్రం ఎన్నిక



**నర్సంపేట, సెప్టెంబర్ 15 (మీడియా టుడే):** నర్సంపేట పట్టణ బట్టల వర్తక సంఘం నూతన అధ్యక్షుని గా మాదన్నపేట రోడ్ లోని దివ్య క్లాస్ స్టోర్ యజమాని తుమ్మ ఏకాంబ్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకాంబ్రంను సంఘ సభ్యులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకాంబ్రం మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కూచన రవీందర్, కందగట్ల సదానందం, సామల సత్యం, బంక పరమేష్, బాల్నే జగన్, ఉపేందర్, వెంకన్న, శ్రీనివాస్, దిడ్డి రమేష్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# బండపల్లి గ్రామ పంచాయతీకి మైక్ సెట్ వితరణ



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 15** పానుగల్ మండలం, బండపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి 30 వేల విలువ గల మైక్ సెట్ ను దాతలు కొమారి రఘుపతి నాయుడు మాజీ ఉప సర్పంచ్ అదే విధంగా జ్ఞానమూర్తి సూర్యనారాయణ వీరాంజనేయులు, శివకుమార్, రాముడు కలిసి ఇప్పించడం జరిగింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం జరిగిన, అలాగే గ్రామంలో పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు భక్తి భావాలు పెంపొందించుటకు ఇట్టి మైకులు ఉపయోగించుకోవాలని, గ్రామపంచాయతీ సెక్రటరీ వసంత,సర్పంచి గారి ఆధ్వర్యంలో ఇట్టి మైకు ను వినియోగించుకుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉసేనమ్మ లక్ష్మయ్య నాయుడు,నాగరాజు వార్డ్ మెంబర్, తిరుపతయ్య,నరసింహ, శివకృష్ణ, బలరాం, సుధాకర్, బాల గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగాలి ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలి

## యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 15**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ముదిరాజ్ సంఘం, యాదవ్ సంఘం, గోనెమ్మ బస్తి, సీతారాం కాలనీ, రాఘవేంద్ర కాలనీ, గౌతమ్ నగర్, చైతన్య నగర్, కింది బస్తి తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులకు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో పండుగ కార్యక్రమాలు సజావుగా కొనసాగాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఆదిత్యరెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తి, సోదరభావం, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే కు రైతులు సహకరించాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సింగారంలో భూముల రీ సర్వే పై గ్రామసభ నిర్వహణ**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 15**
:భూముల రీసర్వే కు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు..భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో భూముల రీ సర్వే పై మంగళవారం గ్రామసభ నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, రైతులు సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ నుంచి జోగులాంబ హాల్ట్‌కు బస్సు నడపండి




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 15)**
జోగులాంబ గద్వాల జిల్లా మండల కేంద్రమైన శాంతినగర్ నుంచి జోగులాంబ హాల్ట్ వరకు ఉదయం 4:45 గంటలకు ఒక బస్సు నడపాలని ప్రజలు గద్వాల డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రూట్‌కు కొన్ని నెలలుగా డిమాండ్ ఉందని, ఉదయం బస్సు వేస్తే శాంతినగర్ పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని కోరుతున్నారు. ప్రస్తుతం చాలా మంది ఉదయం ఉండే హంద్రీ రైలుపై ఆధారపడి రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం, రాత్రి సరైన బస్సులు లేకపోవడంతో జోగులాంబ హాల్ట్‌కు చేరుకోవడానికి, అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. ఇది డిమాండ్ ఉన్న రూట్ కాబట్టి హంద్రీ రైలు వచ్చే సమయానికి అనుగుణంగా ఉదయం, రాత్రి బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆచార్యులగూడెం హైస్కూల్ విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ పంపిణీ



**చిలుకూరు:-సెప్టెంబర్ 15 (మీడియా టుడే )**
ఆచార్యుల గూడెంలో సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం చేతుల మీదుగా ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన పెంపొందించడంలో యూనిఫాం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. యూనిఫాంలు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మరియుపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# "యువ ఆపద మిత్ర " శిక్షణకు శాతవాహన విశ్వవిద్యాలయం పరిధి నుంచి 120 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఎంపిక




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15 :**
కరీంనగర్ జిల్లా శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన సుమారు 120 మంది చీూా వాలంటీర్లు " యువ ఆపద మిత్ర "పథకానికి ఎంపికయ్యారు. వీరికి సెప్టెంబర్ 16 నుండి 22వ తేదీ వరకు ఒక వారం పాటు మంచిర్యాల జిల్లాలోని 13వ బెటాలియన్, గుడిపేట్ వద్ద విపత్తు నిర్వహణపై శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (చీణవీూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల సంభవించే విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్షణ చర్యలు, విపత్తులపై ముందస్తు అవగాహన మరియు అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించేలా యువతను సిద్ధం చేయడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వాలంటీర్‌కు సుమారు రూ . 10,000 విలువైన విపత్తు సహాయక సామగ్రి కిట్‌ను అందించడంతో పాటు, బీమా సదుపాయం కూడా కల్పించనున్నారు. ఈ సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం నుంచి 120 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు రెండు బస్సుల్లో మంచిర్యాలకు బయలుదేరారు. ఈ బస్సులను శాతవాహన విశ్వవిద్యాలయం ఓఎస్డీ డా. డి. హరికాంత్ మరియు జిల్లా యువజన అధికారి శ్రీ జి. తిరుపతి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. పద్మావతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. డి. విజయ్‌కుమార్, డా. కె. తిరుపతి, డా. కె. అర్జున్, శ్రీమతి ఎలిజబెత్ రాణి, డా. వెంకటేశ్వర్లు, డా. సంగీతారాణి, డా. అరవింద్ తదితరులతో పాటు 120 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని విపత్తు నిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకుని, భవిష్యత్తులో విపత్తుల సమయంలో ప్రజలకు సమర్థవంతమైనసేవలు అందించాలని విశ్వవిద్యాలయ అధికారులు ఆకాంక్షించారు.

# నర్సంపేట - మాదన్నపేట ప్రధాన రహదారి అధ్వాన్నం

**సొంత ఖర్చులతో శ్రమదానం చేసిన ఆటో డ్రైవర్లు**

**గుంతల్లో మట్టితో చదును చేసిన కార్మికులు - శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్**

**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 15 ( మీడియా టుడే):**
వరంగల్ జిల్లాలోని నర్సంపేట నుండి మాదన్న పేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులకు, వాహనదారులకు నరకం చూపిస్తోంది. ఏళ్ల తరబడి ఈ రోడ్డు పరిస్థితి ఇలానే ఉన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గుంతల్లో పడి గాయాలపాలవుతున్న ప్రజలు**
రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోయి కాళ్లు, చేతులు విరిగిన ఘటనలు తరచూ జరుగుతున్నాయి. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అనారోగ్యం బారిన ఆటో డ్రైవర్లు**
ఈ రోడ్డుపైనే ఆధారపడి జీవనం సాగించే ఆటో డ్రైవర్ల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. రోజంతా గుంతల రోడ్డుపై ఆటోలు నడపడం వల్ల నడుము నొప్పులు, కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నామని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల మరమ్మత్తు ఖర్చులు పెరిగి, రోజువారీ కూలి కూడా గిట్టడం లేదని, దీంతో జీవనోపాధి కోల్పోతున్నామని వారు తెలిపారు.

**పట్టించుకోని అధికారులు.. శ్రమదానం చేసిన డ్రైవర్లు**
ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో ఆటో డ్రైవర్లు తమ సొంత ఖర్చులతో ముందుకు వచ్చారు. పనులు మానుకొని, డాక్టర్ల సహకారంతో జేసీబీని తెప్పించి గుంతల్లో మట్టి పోసి తాత్కాలికంగా చదును చేశారు. శ్రమదానం చేసి రోడ్డును తమకు తాముగా బాగు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. "ఏళ్లుగా ఈ రోడ్డు ఇలానే ఉంది. మా బాధలు ఎవరికీ పట్టడం లేదు. అందుకే మేమే సొంత డబ్బులతో మట్టి పోసి



చదును చేసుకున్నాం. ఇది తాత్కాలికమే. ప్రభుత్వం వెంటనే శాశ్వతంగా సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి" అని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక మట్టి రోడ్డుతో సమస్య తీరదని, వర్షానికి మళ్లీ గుంతలు ఏర్పడతాయని, కాబట్టి సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి శాశ్వత రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉట్ల కోనేరు యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 15):**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరు సమీపంలో ఉట్ల కోనేరు యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. యువత ఐక్యతకు, ఆధ్యాత్మిక సేవాభావానికి ప్రతీకగా నిలుస్తూ యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి మొదటి పూజా కార్యక్రమాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు లింగం కృష్ణ--వెంకటమ్మ దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉట్ల కోనేరు యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాదరాజు, ఉట్ల కోనేరు యువజన సంఘం సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15**
మంగళవారం రోజు దా దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ని ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన స్ట్రీట్ కాస్ ఐ,ఏ,ఆర్, ఈ , హైదరాబాద్ కాలేజ్ వారు . ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం నకు సుమారు మూడు లక్షల రూపాయల తో నిర్మాణం చేపట్టినారు వీరు గతంలో ఇదే పాఠశాలకు హౌస్ డ్రెస్సెస్ పాఠశాల పెయింటింగ్ మరియు విద్యార్థుల షూస్ కు సుమారు ఒక లక్ష 80000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు , మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సేవా దృక్పథం చాలా గొప్పదని అలాంటి గుణాన్ని అలవర్చుకున్నందుకు స్ట్రీట్ కాస్ ఐఏఆర్ఈ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విక్రం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి శ్రీను ఆనంద్



శ్రీనివాస్ సురేష్ దావీద్ సంజీవ్ శ్రావణ్ మరియు స్ట్రీట్ కాస్ ప్రతినిధులు నవ్య నిరూప్ కావ్య దేవకి మేఘన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యమ స్ఫూర్తితో కదిలిన ఉద్యమకారులు.. 9 కి.మీ పాదయాత్ర



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15(మీడియా టుడే**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఎఖఫీ) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు, ఆయన ఆధ్వర్యంలో ఉద్యమకారులు 9 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. హయత్‌నగర్ ఎల్లమ్మ గుడి నుంచి రామోజీ ఫిలిం సిటీ సమీపంలోని రెన్‌గూడ మైసమ్మ గుడి వరకు ఉత్సాహంగా పాదయాత్ర కొనసాగింది. అనంతరం మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఖఫీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం యాదగిరి రెడ్డి, రాష్ట్ర నాయకుడు నరేందర్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కొంగేటి లక్ష్మారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోసుపల్లి వీరేష్ కుమార్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు బుట్టి మహేందర్, వెంకటేష్, నరసింహ, కోడూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల విద్యుత్ ఛార్జీలపై జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆందోళన



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 15):** నాగర్‌కర్నూల్ విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన రైస్ మిల్లర్లు మిల్లులు బంద్ ఉన్న సమయంలో మినిమమ్ డిమాండ్, ఫిక్స్డ్ ఛార్జీలు విధించొద్దని విజ్ఞప్తి చేశారు.పనిచేయని మిల్లులపై విద్యుత్ ఛార్జీల భారం మోపొద్దన్న జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అనంత ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూమిల్లులకు కేటాయించే విద్యుత్‌ను రైతుల వ్యవసాయ అవసరాలకు మళ్లించాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లర్ల సమస్యలను అధికారుల దృష్టికి అధ్యక్షుడు అనంత ప్రతాప్ రెడ్డి తీసుకెళ్లడం జరిగిందని,మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం, విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందించాలని అనంత ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.విద్యుత్ ఛార్జీల అంశంలో మిల్లర్లకు న్యాయం చేయాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.

# ఏ.ఐ.కె.ఎం.ఎస్. జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఆలేరులో బైక్ ర్యాలీ -- మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):** రైతాంగాన్ని సమీకరించి, రైతుల సమస్యలపై దేశవ్యాప్త పోరాటాలను మరింత ఉధృతం చేయడానికి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా అధ్యక్ష కారుదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ లు పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ఆలేరులో ఏ.ఐ.కె.ఎం.ఎస్. ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో రైతుల హక్కుల కోసం జరిగే పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, అప్పుల భారం వంటి సమస్యలు రైతాంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దేశవ్యాప్తంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను నిర్మించడమే లక్ష్యంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్. పనిచేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జరగనున్న జాతీయ మహాసభలు భవిష్యత్ రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు. జాతీయ మహాసభల పిలుపును గ్రామగ్రామానికి తీసుకెళ్లేందుకు ఆలేరు ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు మహాసభల సందేశాన్ని చేరవేయడంతో పాటు, పోస్టర్లను ఆవిష్కరించి మహాసభల ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువత, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో జాతీయ మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య,ఇక్కిరి సహదేవ్, సహాయ కార్యదర్శి మామిడాల బాలమల్లేష్,తమ్మడి అంజయ్య,పాకాల సరిత, రాఘవ రెడ్డి,గోపాల్ రెడ్డి, మేకల వెంకటేష్, మార్కొండయ్య,పాకాల నరేష్,బాల్ రెడ్డి,ఇక్కిరి శ్రీనివాస్,గడ్డం మంకన్న, మురళి,కుమార్,అంజిరెడ్డి, భూష శ్రీశైలం,బాలయ్య,రామ చంద్రయ్య,మశయ్య, ఆర్.ఉదయ్,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గిరిజనుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15 (మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మదాపూర్ గ్రామంలో తుర్కపల్లి మండలం మరియు బొమ్మలరామారం మండలాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ గిరిజన సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.గొంగిడి సునీత మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో గిరిజనుల పట్ల కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడానికి ఆయన చేసిన కృషి తెలంగాణ ప్రజలే కాకుండా దేశప్రజలు కూడా మరిచిపోలేరని అన్నారు, గిరిజన రిజర్వేషన్ బిల్లు అమలు అయిన రోజున అన్ని గిరిజన తండాల్లో కేసీఆర్ గిరిజనుల కోసం చేసిన వివిధ అభివృద్ధికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెప్టెంబర్ 17 న వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి**



**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 15 (మీడియా టుడే):** సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమేనని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాణి రుద్రమ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన రోజును 'తెలంగాణ విమోచన దినోత్సవం' గా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు. సెప్టెంబర్ 17ను 'విలీన దినం', 'ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చారిత్రక దినోత్సవం అసలు స్ఫూర్తిని మరుగునపరచడం ప్రజా పాలన కాదని, అది చరిత్రపై రాజకీయ ప్రయోగం అని అన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా నిర్వహించాలని, సెప్టెంబర్ 17 చరిత్ర తను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం, ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టిపడేయడం మానుకోవాలని అన్నారు. బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన వాస్తవాన్ని ఎవరూ చెరిపివేయలేరన్నారు. సెప్టెంబర్ 17 తరువాత కూడా కమ్యూనిస్టు సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండింటి చరిత్రను వేర్వేరుగా, వాస్తవ ఆధారాలతో పాఠ్యాంశాల్లో చేర్చాలని, పరకాల, భైరాన్‌పల్లి వంటి చారిత్రక ఘటనలు, నిజాం నిరంకుశత్వం, రజాకార్ల దమనకాండను నేటి తరానికి తెలియజేయాలని అన్నారు, నిజాం రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయ వాదులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అధికారికంగా స్మరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు గడ్డం ఆంజనేయులు,మాజీ మండల అధ్యక్షులు అబోతు రాజు యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంగేమ్ శంకర్,నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు అంబేత్కర్ నల్లబెల్లి అధ్యక్షులు తడక వినయ్ గౌడ్, చెన్నారావుపేట అధ్యక్షులు శేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు,బీజేపీ పట్టణ నాయకులు విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, అల్లం నిఖిల్ ,ముత్యాల శ్రీనివాస్, సామల ప్రవీణ్ కుమార్, నూనె రంజిత్,అజీమ్, అనిల్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.**

**జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 15)** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లను ఇచ్చేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నందున వాటిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పెన్షన్లు, ఎస్ఐఆర్, తదితర అంశాలపై అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు,ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే భవిత కేంద్రాల్లోని వికలాంగులైన చిన్న పిల్లలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర వర్గాల వారు కూడా పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడంతో అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆయా మండలాల వారీగా దరఖాస్తుదారుల వివరాలను నోటీసు బోర్డులో ప్రకటించాలన్నారు. వీటిపై ఎవరి నుండైనా ఏమైనా అభ్యంతరాలు వస్తే మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి నివేదించాలన్నారు. అర్హులైన వారందరికీ సదరం సర్టిఫికెట్స్ నిబంధనల ప్రకారం మంజూరు చేయాలన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ ఇంకొంత చేయాల్సి ఉన్నందున బిఎల్ఓ లు నిబద్ధతతో పని చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది హియరింగ్ కు రాని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి అవసరమైన డాక్యుమెంట్స్ సేకరించాలని ఆదేశించారు. ఏ, బి, సి కేటగిరీల వారీగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డులలో అవసరమైన పత్రాలను సేకరించి యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్వోలు నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత సూపర్వైజర్లు, బిఎల్ఓ ల పనితీరుపై పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలలో చేసిన పనుల బిల్లులను పరిశీలించి జిల్లా పంచాయతీ కార్యాలయంకు వివరాలను పంపించాలన్నారు. జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున పంట పొలాల్లో నీటి కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోర్ వెల్స్ రీచార్జెస్ పనులను చేపట్టాలన్నారు. వివిధ టాయిలెట్స్ నిర్మాణాలకు




కూడా శాంక్షన్ చేయించుకొని పనులు చేపట్టాల్సి ఉండగా కొంతమంది అధికారులు నిర్లిప్తంగా ఉండడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 17న ప్రజా పాలన దినోత్సవంను అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలని, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. సాదా బైనమా, భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్టలో గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రంగా భావించే స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ పరిసరాల్లో నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి బీర్ల అనితతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదాద్రి కొండ చుట్టూ నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు యాదాద్రి క్షేత్రానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.గిరిప్రదక్షిణకు ముందు వైకుంఠ ద్వారం వద్ద ఉన్న పాదాలకు బీర్ల ఐలయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థిస్తూ ఆలయ క్షేత్రం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానికులు, వేలాది మంది భక్తులతో కలిసి కొండ చుట్టూ సామూహిక గిరిప్రదక్షిణ చేపట్టారు. గిరిప్రదక్షిణలో భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది .గిరిప్రదక్షిణ అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు సతీమణి బీర్ల అనితతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు బీర్ల ఐలయ్య దంపతులకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

**తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసిన మండల బిజెపి నాయకులు**

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ యాదగిరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రవేట్ కార్యాలయాల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మనతోపాటు విమోచన పొందిన మహారాష్ట్ర కర్ణాటకలో విమోచన దినాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తుంది.కేవలం ఓట్ల రాజకీయాల కోసమే రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ విమోచనాన్ని దినాన్ని నిర్వహించడం లేదు.తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించేవరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినాన్ని అధికారంగా



నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, మండల కార్యదర్శులు గోరిపల్లి మల్లారెడ్డి,కోరే లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బలి ఇంద్ర రెడ్డి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, జిల్లా నాయకులు బండారు సత్యనారాయణ, కొల్లోజు శోభన్ బాబు,మండల ఉపాధ్యక్షులు పరకాల రాంబాబు,గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, బిజెపి నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేస్లాపూర్ నాగోబా ఆలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి దంపతుల ప్రత్యేక పూజలు

**స్వాగతం పలికిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 15**

అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా ఆలయంలో మంగళ వారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఆయన సతీమణి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా వారికి ఖానాపూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.నాగోబా ఆలయ పూజారులు వారికి ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

**- బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర**



**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 15:**

సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం సమర్పించారు. డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా మ్యూజియంలు, స్మృతి కేంద్రాలు, అమరవీరుల స్మారకాలు ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో చరిత్రను పొందుపరచాలని వినతిపత్రంలో కోరారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహాన్ని 'స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్'గా ఏర్పాటు చేయడంతో పాటు, చారిత్రక ప్రాంతాలను అనుసంధానిస్తూ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షామీర్‌పేట్ ధర్మారెడ్డి, బలవంత చారి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగ విట్టల్ రావు ముదిరాజ్, దువ్వల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ అన్నా.. మా రైతులను ఆదుకోండి!

**పొలంలో ఫ్లెక్సీ పెట్టి నిరసన తెలిపిన మహిళా రైతు**




**వరంగల్ జిల్లా / దుగ్గొండి, సెప్టెంబర్ 15 (మీడియా టుడే):**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో ఓ మహిళా రైతు ఆవేదన అందరినీ కలిచివేస్తోంది. గ్రామానికి చెందిన రైతు లక్ష్మి తన పొలంలోనే వినూత్నంగా నిరసన తెలిపింది. ఎండిపోయిన పంట మధ్యలో "రేవంత్ అన్నా మా రైతులను ఆదుకోండి" అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసింది.

**అసలేం జరిగింది?**

**లక్ష్మి చెబుతున్న ప్రకారం..**

దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామం లోని 318/3/2 సర్వేనెంబర్ గల 2.30 గుంటల గల భూమిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని,ఈ యేడు పంటలు వేసి వర్షాలు కురువకపోవడంతో, అప్పు తెచ్చి వేసిన పంటను వదిలేయడం జరిగిందన్నారు తమకున్న వ్యవసాయ బావి వర్షాలు లేక ఎండిపోయిందని, పక్కన వున్న కెనాల్ కాలువ లో నీరు రావడం లేదని వాపోయింది. బ్యాంకులో క్రాప్ లోన్ చెల్లించాల్సిన సమయం వచ్చిందని, కానీ బ్యాంకుకు చెల్లించాల్సిన పైసలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. పంట కోసం అప్పులు కూడా చేశామని, అప్పుల వాళ్ళు ఇంటికి వస్తున్నారని, ప్రభుత్వం నుండి సహాయం కొరకు ఎదురుచూస్తున్నామన్నారు. వర్షాలు లేకపోవడంతో పంట పండక నష్టాలలోకి కూడుకుపోయాం, మమ్మల్ని, మాలాంటి రైతులను కాపాడండి. అన్నం పెట్టే అన్నదాతల ప్రాణాలు రక్షించండని వేడుకుంటున్నారు.ఇది ఒక్క లక్ష్మి కథ కాదు, వెంకటాపురం తో పాటు దుగ్గొండి మండలంలోని అనేక మంది రైతుల పరిస్థితి ఇదేనని గ్రామస్తులు చెబుతున్నారు.పంట నష్టపోయి, అప్పుల భారంతో ఉన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, పంట నష్ట పరిహారం ఇవ్వాలని, రుణాల నుండి ఉపశమనం కల్పించాలని లక్ష్మి తన ఫ్లెక్సీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తోంది.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించే మతోన్మాదులకు బుద్ధి చెప్పండి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):**

నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం కుల, మతాలకు అతీతంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని కానీ కొంత మంది మతోన్మాదులు చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు.మంగళవారం నాడు సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా గుండ్ల గూడెం, పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాల్లో నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న ఎసిరెడ్డి నరసింహారెడ్డి,బొమ్మ కంటి లక్ష్మినర్సయ్య,గ్యార బాలయ్య, ఏంటిక రాములు,గ్యార సిద్దయ్య,తదితరుల స్థూ పాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గానీ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గానీ పాల్గొనని వారు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బ్రిటిష్ పాలకులకు లొంగిపోయి వారి అనుకూలంగా వ్యవహరించిన శక్తులు నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా వక్రీకరించడం ద్వారా ప్రజల మధ్య మత విభజనలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని విమర్శించారు. నిజాం ముస్లిం పాలకుడైనప్పటికీ తెలంగాణలోని అనేక మంది భూస్వాములు, జమీందార్లు, జాగీర్దార్లు హిందువులే ఉన్నారని, దోపిడీకి మతం లేదని అన్నారు. పేద రైతులు, కూలీలు, మహిళలు, అణగారిన వర్గాలు కుల, మత భేదాలను అధిగమించి సాగించిన ఈ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలను ఓట్ల కోసం వక్రీకరించడం, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ వారి ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని మల్లేశం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, మిట్ట శంకరయ్య, నల్ల మాస తుల శయ్య, పిక్క గణేష్ మోరీ గాడి రమేశ్, సంగీ రాజు, బొమ్మకంటి లక్ష్మి నారాయణ,గణ గాని మల్లేష్, చౌడ బోయిన యాదగిరి, వడ్డే మాను బాలరాజు, పారుపల్లి సత్తయ్య, గ్యార భాస్కర్ మడిపల్లి ఆంజనేయులు, చెక్కిళ్ళ ఉపేంద్ర, మిట్ట పార్వతమ్మ, దూసరి మల్లమ్మ, ఈదు నూరి కిష్టయ్య, సోమక్క, గ్యార అండాలు ,మిట్ట బిక్షపతి, చెక్కిళ్ళ గౌరమ్మ, ఎల్లమ్మ, అంజమ్మ, నీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి

**అధికారులు--ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి**

**ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి -పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**తొర్రూర్,సెప్టెంబర్ 15(మీడియా టుడే)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.తొర్రూరు మండలంలోని గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి వాటి ఎరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.( పభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.తొర్రూరు మండలాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ఎంతో కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను



ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచిస్తూ, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతి నిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారీమణుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందిద్దాంఐద్వా పిలుపు



**గరిడేపల్లి: సెప్టెంబర్ 15 : మీడియా టుడే:**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వీరోచితంగా నిలబడిన మహిళల త్యాగాలను, వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడమే లక్ష్యంగా చేపడుతున్న 'వీర వనితల స్ఫూర్తి యాత్ర'ను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వ ) జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర పిలుపునిచ్చారు.?సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలోని కామ్రేడ్ సుందరి బిక్షమయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల మీదుగా ఈ జీప్ జాతా ఘనంగా సాగుతుందని తెలిపారు. ?చారిత్రాత్మక పోరాటం: భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో నిలిచిపోయిందని, ఈ ఉద్యమంలో 4,000 మంది వీరులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ?భూసంస్కరణల ఫలం: ఆ మహనీయుల త్యాగాల ఫలితంగానే 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని స్పష్టం చేశారు.?మహిళల వీరత్వం: పురుషులతో సమానంగా చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీరవనితలు కొరియర్లుగా, దళ సభ్యులుగా తుపాకులు పట్టి ధైర్యసాహసాలతో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.?చరిత్ర పరిరక్షణ మన బాధ్యత: నేటి తరానికి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎంతగానో అవసరమని, మన వీర గాథల చరిత్రను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలని కోరారు.?ఈ విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు సుందరి రమాదేవి, యానాల సుశీల, భూతం సరిత, ఎల్లావుల పిచ్చమ్మ, ఇనుకుర్తి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా

**300 కంపెనీలకు ఆహ్వానం.. 3,500 మందికి పైగా ఉద్యోగావకాశాలు.**

**ఎంపికైన వారికి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు. - జిల్లా అధికారులతో సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.**

**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 15 (మీడియా టుడే):**

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ప్రముఖ పారిశ్రామిక సంస్థలను చేరువ చేయడమే లక్ష్యంగా సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.జాబ్‌మేళా ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ యువతలో ప్రతిభ ఉన్నప్పటికీ ప్రముఖ కంపెనీలను సంప్రదించేందుకు అవసరమైన అవకాశాలు, వేదికలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పరిశ్రమలు, విద్యాసంస్థలు, యువతను ఒకే వేదికపైకి తీసుకువ స్తున్నట్లు తెలిపారు.గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొన్నాయని, ఈసారి సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు చెప్పారు. అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, ఐటీ, ఫార్మా, నిర్మాణ, సేవా రంగాలకు చెందిన సంస్థలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందజేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఆఫర్ లెటర్లు అందజేస్తారని వెల్లడించారు .జాబ్‌మేళాపై ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపించినట్లు అధికారులు తెలిపారు. నిరుద్యోగ యువత క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్థాయిలోని నిరుద్యోగ యువతకు



సమాచారం అందించి జాబ్‌మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రతిభను పరిశ్రమలతో అనుసంధానించే శాశ్వత నమూనాగా కోదాడ జాబ్‌మేళా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహాతోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి**

**పాత శ్మశాన వాటికలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరిన ఎమ్మెల్యే**



**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 15**

ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికలు, సమాధి స్థలాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని పలు శ్మశాన వాటికలు ఏళ్ల క్రితం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం ప్రహరీ గోడలు, అంతర్గత రహదారులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాల కొరత ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమ ఆత్మీయులకు అంతిమ సంస్కారాలు నిర్వహించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శ్మశాన వాటికల్లో షెడ్లు, వెయిటింగ్ హాళ్లు, నీరు, విద్యుత్, ఆధునిక విద్యుత్/గ్యాస్ దహన వాటికలు, పచ్చదనం, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన గ్రాంట్‌ను మంజూరు చేయాలని కోరారు. ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కీతవారిగూడెంలో కామ్రేడ్ ఆవుల పిచ్చయ్య 7వ వర్ధంతి

**ఘనంగా నివాళులర్పించిన సిపిఎం నాయకులు**



**?గరిడేపల్లి: సెప్టెంబర్15: మీడియా టుడే:**
మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో ఉన్న కామ్రేడ్ సుందరి బిక్షమయ్య భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆవుల పిచ్చయ్య 7వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి పిచ్చయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.?ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్య, బొల్లెపల్లి శ్రీనివాసు, జుట్టుకొండ మట్టయ్య, ఆవుల సైదులు, భూతం నాగరాజు, ఆవుల ప్రసాదు, మేరిగా శ్రీనివాసు, ఒలిశెట్టి వెంకన్న, తుమ్మల వెంకటేశ్వర్లు, కొత్తకొండ సైదులు, జుట్టుకొండ శ్రీనివాసు, ఇండ్ల వెంకటేశు, భూతం సరిత, ఎల్లావుల పిచ్చమ్మ, ఇనుకుర్తి ధనలక్ష్మి, ఆవుల అంజయ్య, వంశీ, పాలేలి రాజు తదితరులతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తహసీల్దార్ కి మెమోరెండం

**మోటాకోండూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్ ఆధ్వర్యంలో మోటకొండూర్ ఎమ్మార్వోకి మెమోరండం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చారిత్రక పోరాటాన్ని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, వార్డు గౌరవ సభ్యులు రేగు మల్లేష్, బాల్ద నరసింహులు, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోనల్ కార్యాలయంలో ఘనంగా వినాయక పూజ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ప్రజల సుఖసంతోషాలు, నియోజకవర్గ అభివృద్ధికి ఆకాంక్ష**



**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 25:**

ఉప్పల్ జోనల్ కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జోనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబరు17న చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల యోధుల బహిరంగ సభ**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15 (మీడియా టుడే):**
సెప్టెంబర్ 17న చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల యోధుల బహిరంగ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో మరణించిన యోధుల స్థూపాలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బోలగాని సత్యనారాయణ పాల్గొని పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ త్వానికి దొరల ఆగడాలను మరియు భూస్వాములు ఆగడాలను వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో భూమి కోసం భక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రముఖస్థానాన్ని సామూపాదించుకొని నిత్యా నూతన చైతన్యం ప్రసరిస్తూ వెలుగొందుతుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి అనే నినాదంతో మర్మోగిపోయింది బాంచన్ దొర నీకాళ్ళు మొక్కుతా అని పీడిత ప్రజానీకాన్ని ఆయుధాలు చేబుని దొరల భూస్వాముల పెత్తందారుల అరాచకాలకు అంతం మొంద్దిచారు. ఈ తెలంగాణ సాయుధ పోరాటం నాలుగువేల మంది అమరుల తాగాలతో వేలాది గ్రామాలు వెట్టిచాకిరి నుండి విముక్తి చెందడమే కాకుండా పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. నిజాం నిరంకుశ తత్వానికి భూస్వాములు దురాగాతాలకు రజాకారూలా దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించి నా తెలంగాణ సాయుధ పోరాటం యోధులు రావి నారాయణరెడ్డి మగ్ధున్ మోహినుయుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలకు పిలుపునిచ్చిన నాయకులు ఆ రోజుల్లో కాటేపల్లి గ్రామంలో మచ్చా శ్రీహారి ఎలగందుల శ్రీరాములు ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కొమ్మగాని స్వామి బండి జగన్నాథం చాడలో శనిగారం సత్తయ్య మాటూరు గ్రామంలో పేరబైనా రామ చంద్రయ్య లగ్గాల పాపయ్య మోటకొండూరు గ్రామంలో రెడ్డిగంటి శేషయ్య వీరు ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి కట్కూరి సుశీల దేవి రామచంద్రారెడ్డి నాయకత్వంలో పనిచేసి మరణించిన నాయకులు వీరి స్థూపాలకు సిపిఐ పార్టీ మోటకొండూరు మండల సమితి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ కలిసి స్థూపాలకు పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రని పాఠ్యపుస్తకాలు చేర్చాలని, సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా గుర్తించి విముక్తి దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి గాధగానిమాణిక్యం మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి ఆలేటి బాలరాజు మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న పశువుల నరసింహ మంచాల రాధమ్మ పల్లె శ్రీను బొడిగె సుదర్శన్ సుధాగాని వెంకన్న మంచాల సుదర్శన్ ఎండి పాష కంచర్ల మల్లయ్య దేవల్ల బాలరాజు మచ్చ పాండు మంచాల మాధవి మంచాల సువర్ణ ఎండి యూసుఫ్ దూ శెట్టి అండాలు బండి అనసూయ పంగక్క అండాలు సో పరి సోములు రవీందర్ రెడ్డి సాయిలు నర్సింలు స్వామి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
**ఆదిలాబాద్ సెప్టెంబరు 15**

జిల్లాలో అర్హులందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం జామ్డ గ్రామంలోనూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు, గ్రామపంచాయతీ భవనాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ తో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మరో లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా భూమి పట్టాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం దోహదపడు



తుందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు స్థానిక పాలన, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్ డీఈ షకీర్, ఏఈ రాకేష్, తహశీల్దార్ రాజలింగు, ఎంపీడీవో కే. పుల్లారావు, సర్పంచ్ చందర్నావ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్

**మతోన్మాదల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15 (మీడియా టుడే):**
భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ప్రచారం చేస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ విమర్శించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి పిలుపు నిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని తిరందాసు గోపి గ్రంథాలయంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం "తెలంగాణ విలీనం, వాస్తవాలు – వక్రీకరణలు " అనే అంశంపై " సెమినార్ " రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ స్థాయిలో కూడా నిరంతరం పేద ప్రజల సమస్యల పైన, కార్మికుల సమస్యలపైన తమ వాణి బిని వినిపించారని లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కూడా బలమైన గొంతుకగా నిలిచారని తెలిపారు. దేశంలో మతోన్మాద విభజన రాజకీయాలను తెచ్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపించింది కమ్యూనిస్టులేనని, వెట్టి చాకిరీ, దోపిడీ, పీడన, హత్యలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, గడీలను కూల్చి దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్రను ప్రజల నుంచి దాచలేరని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని అన్నారు. నిజాం నిరంకుశ పాలనతో పాటు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాన్ని మతపరమైన కోణంలోకి నెట్టడం ద్వారా బీజేపీ--ఆర్ఎస్ఎస్ ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. చరిత్రను మతోన్మాద రాజకీయాలకు ఉపయోగించుకోవాలనే బీజేపీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రజలకు వివరించేందుకు ఈ నెల 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా పోరాట కేంద్రాలలో ఊరేగింపులు, సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవిడే సురేష్ , బుర్ర అనిల్ కుమార్ , సీపీఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , రోజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, మండల పట్టణ కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, మోటె ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏకరూప దుస్తుల పంపిణీ

**మర్కుక్ ,సెప్టెంబర్ 15, మీడియా టుడే**

తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన రెండు జతల ఉచిత యూనిఫామ్‌ల 580 విద్యార్థులకుపంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి వీజూా వెంకట్ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశం పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.?ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ రాములు మాట్లాడుతూ --- ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు ఎంతో నాణ్యమైన బట్టతో కూడిన యూనిఫామ్‌లను అందించడాన్ని హర్షించారు. లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులందరూ ప్రతిరోజూ



శుభ్రమైన దుస్తులు ధరించి, క్రమశిక్షణతో పాఠశాలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల (సెర్ప్ ఉద్యోగులు) ప్రతినిధులు కవిత, భాస్కర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఓంకార్, రాధాకృష్ణ, శ్రీనివాస్, తుమ్మ కుమార్, భూపతి రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

**కీసర తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు**




**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 15**
సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ యాదిరెడ్డి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి , కౌకుట్ల చంద్రారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుద్ధవరం లక్ష్మి, గోనే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, శ్యామ్ సుందర్ శర్మ, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు కృష్ణ యాదవ్, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్ , ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ, ఏలూరి సత్యనారాయణ, నాగారం డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, కీసర డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్ల వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు,జంగారెడ్డి,మండల నాయకులు అన్నోజిగూడ మల్లారెడ్డి, తాళ్ళ మల్లేష్, తర్రే కృష్ణ యాదవ్, బోయినీ రాంబాబు, భాస్కర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, నాగరాజు, జిన్నారం వేణు ,మరియు వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పీస్ కమిటీ సమావేశం



మిర్యాలగూడ సెప్టెంబర్ 15 **మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)**
మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గౌరవ డీఎస్పీ జి. రవి, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.ఎన్.డి. ప్రసాద్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు మరియు పోలీసుల సూచనలను కమిటీ సభ్యులకు వివరించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే నిర్వాహకులను ట్రబుల్ మేకర్స్‌గా బాండ్ ఓవర్ చేసి, గౌరవ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎవరైనా అల్లరి మూకలుగా ఏర్పడి న్యూసెన్స్‌కు పాల్పడినా, గొడవలకు దారితీసే పరిస్థితులను సృష్టించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండపాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 15**
బోథ్ మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలినీ మంగళ వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. వినాయక మండపానికి వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నదాత కిషోర్ ,వార్డు సభ్యులు ప్రవీణ్, ప్రతీ ఏటా విగ్రహ దాతగా నిలుస్తున్న లింగారెడ్డినీ ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు ఎంతో ఉత్సాహంతో జరిపే వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవలన్నారు. అన్నదాన కార్యక్రమానికి ముందుకొచ్చిన కిషోర్ కి ఆ విగ్నేశ్వరుడు అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమం

**నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి"**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టు డే సెప్టెంబర్ 15**
:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, జిల్లాలో ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని శాసన సభ్యులుగండ్రసత్యనారాయణరావుతెలిపారు. మంగళవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గృహ నిర్మాణ శాఖ,ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులతో ఇళ్ల నిర్మాణాలపైసమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో గ్రౌండింగ్ నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాను గృహ నిర్మాణంలో ఆదర్శంగా నిలపాలంటే మంజూరైన ఇళ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి, నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళు ఏయే దశల్లో ఉన్నాయో మండలాల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విచారణ, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడివోలను,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్షకు తావులేకుండాపేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు.. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వ్యత్యాసం చూపించవద్దని అధికారులకుసూచించారు. రెండు పడక గదుల ఇళ్ల కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బిల్లుల చెల్లింపులో ముందుండాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు సంబంధించినఎం.బీ. నమోదులను ఎప్పటికప్పుడు పూర్తిచేసి,అర్హులైనలబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. బిల్లుల చెల్లింపులో భూపాలపల్లిజిల్లాముందువరుసలో ఉండేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు పారదర్శకంగావ్యవహరించాలని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకుఅందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇళ్ళు నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని ఆదేశించారు. కాటారం డివిజన్ పరిధిలో పురోగతి చాలా తక్కువగా ఉందని,వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్,అన్ని మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు తధితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసనా స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి

**డీఈ ఓ రమేష్ కుమార్ -చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

**స్పాట్ అసెస్‌మెంట్‌తో అభ్యసనా సామర్థ్యాల పరిశీలన**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 15**
విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలే పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు కొలమానమని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్ అన్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అవసరమైన విద్యా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని వేపూర్, బెక్కెర, తోటపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను డి ఈ ఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యా యుల హాజరు శాతాన్ని పరిశీలించిన డీఈఓ.. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కూడా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై గణితం, ఇతర సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల వాస్తవ అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, సంబంధిత వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఈ ఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తరగతికి అనుగుణంగా నిర్దేశించిన విద్యా సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠ్యాం శాలను కేవలం కంఠస్థం చేయించకుండా, అర్థం చేసుకుని ఆచరణలో పెట్టేలా బోధన సాగాలని సూచించారు. ముఖ్యంగా గణితంలో ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు పట్టు కల్పించి, సమస్యలను స్వయంగాపరిష్కరించే సామర్థ్యాన్నిపెంపొందిం చాలన్నారు. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, నేర్చుకున్న విషయాలను సొంత మాటల్లో వివరించడం వంటి ప్రాథమిక అభ్యసనా సామర్థ్యాలపై నిరంతరం దృష్టి సారించాలని తెలిపారు. ఏదైనా అంశంలో విద్యార్థి వెనుకబడినట్లు గుర్తిస్తే వారి స్థాయికి అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు ఒకేసారి పరీక్షించి వదిలేయకుండా నిరంతరం అంచనా వేస్తూ విద్యార్థుల్లో వచ్చిన పురోగతిని గుర్తించాలని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు

# దాచారం అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15 :**
ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలను భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలు, చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య వంటి అంశాలను ఆమె పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, పోషకాహార పథకాల గురించి అంగన్వాడి సిబ్బందికి మరియు స్థానికులకు వివరించారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, విద్యాభివృద్ధికి ఎంతో కీలకమైనవని మారవేణి దివ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం దాచారం గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లు, ఆయాలను మారవేణి దివ్య శాలువాలతో సత్కరించి అభినందించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అంగన్వాడి సెంటర్ గౌరవేణి ముతవ్వ ,రెండవ అంగన్వాడి సెంటర్ కొడిముంజా అరుణ ఆయా నరిగే గౌరవ్వ, అంగన్వాడి కేంద్రాల సిబ్బంది, అల్వాల భారతి, బర్ల బాబాయి, నరిగె వర్షిణి , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్**

**మల్లంపల్లి: సెప్టెంబర్ 15 (మీడియా టుడే)**
సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా బైకాని మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ విమోచనం సాధ్యమైందని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ప్రజలకు తెలంగాణ విమోచన చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బండి బాబు, జనరల్ సెక్రటరీ ఎండిగా రాజు, మండల కార్యదర్శి పోతరాజు సంపత్, బయ్య



రాజేందర్, గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నెమాల శ్రీనివాస్ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



**త్రిపురారం సెప్టెంబర్ 15 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )**
త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామానికి చెందిన నెమాల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలంపల్లి జానయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నీలాయిగూడెం గ్రామానికి చేరుకుని శ్రీనివాస్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,,ాజూ మాజీ చైర్మన్ అనుముల అనంత్ రెడ్డి, మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గగ్గినపల్లి చంద్రారెడ్డి, నీలాయిగూడెం సర్పంచ్ ఒట్టికోటి మధు, సత్యనారాయణపురం సర్పంచ్ వేగుల్లా శ్రీలత శ్రీనివాస్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆముదం పంట క్షేత్ర పరిశీలన



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం మంగళవారం రోజు మండల వ్యవసాయ అధికారి (ఎంఎఓ)శ్రీనివాస్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) అంబటి వేణు కలిసి ఆముదం పంట సాగు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంను సందర్శించి రైతుకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆముదం పంటకు ఎరువుల యాజమాన్యం పశువుల ఎరువు 2 టన్నులు,నత్రజని 12 కేజీలు, భాస్వారం 16 కేజీలు మరియు పోటాష్ 12కేజీలు అవసరం.విత్తిన 40 నుండి 60 రోజుల వరకు కలుపు లేకుండా చూసుకోవాలని తెలిపారు.90 రోజులకు గెలలు వస్తాయి.ఎకరాకు 4-6 క్వింటాల దిగుబడి వస్తుంది. తక్కువ పెట్టుబడి కేవలం 25 వేల రూపాయలు ఈ ఆముదం పంటకు సరిపోతాయి అని పంట మార్పిడి దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఈ ఆయిల్ సీడ్ సాగు చేస్తే కోతుల సమస్య కూడా ఈ పంట నుండి కాపాడు కోవచ్చని మంచి మద్దతు ధర అమదానికి వున్నదని నీటి కొరత కూలీల సమస్య కూడా ఈ నూనె గింజల పంటతో అదిగమించ వచ్చని డిసెంబర్లో ఆముదం దిగుబడి వస్తుంది అని రైతులకు తెలిపారు.

# గద్వాల జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీకి 16న రాత పరీక్ష.



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 15)**
గద్వాల జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో వివిధ పోస్టులకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఔట్సోర్సింగ్ విధానంలో మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసేందుకు ఈనెల 16న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని గంజిపేటలో ఉన్న శ్రీ సత్య సాయి డిగ్రీ పీజీ కళాశాలలో ల్యాబ్ అటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మధ్యాహ్నము ఒంటి గంట నుంచి ఒకటిన్నర గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఆఫీస్ సబార్డినేట్, రేడియో గ్రాఫర్ టెక్నీషియన్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, థియేటర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మధ్యాహ్నం మూడు గంటల నుంచి మూడున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అనస్థీషియా టెక్నీషియన్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సాయంత్రం ఐదు గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష సమయానికి గంట ముందుగానే కేంద్రంలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తమ వెంట దరఖాస్తు రసీదుపై పాస్పోర్ట్ సైజు ఫోటో అతికించుకొని రావాలని, ఆధార్ కార్డును కూడా తీసుకు రావాల్సింది గా పేర్కొన్నారు.

# అక్కంపల్లి గ్రామంలో పెన్షన్ లబ్ధిదారుల వివరాలను తెలుసుకున్న ఎంపీడీవో : జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 15**






యాదాద్రి భువనగిరి జిల్లా వలి గొండ మండల పరిధి లోని అక్కంపల్లి గ్రామాన్ని మంగళవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సందర్శించి గ్రామ పంచాయతీ కార్యక లాపాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని హాజరు రిజిస్టర్లు, మ్యుటేషన్లు, భవన నిర్మాణ అనుమతి రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీ లించి, వాటి నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులపై ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను స్వయంగా విచారించి వివరాలను మొబైలు అప్ప్ లో నమోదు చేశారు. అక్కంపల్లి గ్రామం నుంచి మొత్తం 8 పెన్షన్ దరఖాస్తులు అందగా, అన్ని దరఖాస్తులపై ఇంటింటి స్థాయిలో విచారణ పూర్తిచేశారు. రేపటి నుంచి వలిగొండ గ్రామంలో పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటికీ వెళ్లి విచారణ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా విబి - జీ రామ్ పథకం కింద నిర్మించిన సోక్‌పిట్‌ను పరిశీలించి, దాని నిర్మాణం, వినియోగం గురించి వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని కూడా పరిశీలించి, ఆయా ఇళ్ల నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు సేకరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళితో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య తండలో ఆశా కార్యకర్తను నియమించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సర్పంచ్ బానోతు రాఘవేంద్ర వినతి**



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 15**
మండలం లోని సూర్య తండ గ్రామపంచాయతీ పరిధిలో ఆశా కార్యకర్త లేకపోవడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా గర్భిణులు, రోగులు, చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. రాజా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ఆశా కార్యకర్త లేకపోవడంతో గర్భిణులకు అవసరమైన ఆరోగ్య సేవలు, వైద్య సలహాలు, మందులు, మాత్రలు సకాలంలో అందడం లేదని ఆయన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా అందించేందుకు ఆశా కార్యకర్త నియామకం ఎంతో అవసరమని తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని సూర్య తండ గ్రామపంచాయతీ పరిధిలో వెంటనే ఆశా కార్యకర్తను నియమించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆశా కార్యకర్త నియామకం కోసం జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆశా కార్యకర్తను నియమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

**15 వ తేదీ నుంచి ఈ నెల 25 వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన**



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15**
: చేయూత సామాజిక భద్రత పెన్షన్ల పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.చేయూత పెన్షన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పకడ్బందీగా చేపట్టడం, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బుధవారం నుంచి ఈ నెల 25 వ తేదీ వరకు పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, సామాజిక--ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలని ఆదేశించారుఅర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించడంతో పాటు, అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు మొత్తం ఏడు రకాలకు సంబంధించిన దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.వితంతు మహిళల కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు అయితే గ్రామాల్లో 30 ఏండ్ల వయసు, పట్టణాల్లో 35 ఏండ్ల వయసు ఉండాలని స్పష్టం చేశారు. వీరికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు ధృవీకరణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గీత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, ఎక్సైజ్ శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రంతో పాటు, గీత కార్మికుల సొసైటీలో సభ్యులుగా ఉండాలని స్పష్టం చేశారు. నేత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ వారి గుర్తింపు పత్రం ఉండాలని తెలిపారు. ఫైలేరియా బాధితులు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రం ఉండాలని, డయాలసిస్ బాధితులు ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న వివరాలు ఉండాలని సూచించారు. దివ్యాంగులకు సదరం శిబిరం ద్వారా మంజూరు అయిన 40 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం, చెవిటి వారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ ఒ టెక్స్ టైల్స్ సంతోష్, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు పట్టిన పీడ కాంగ్రెస్ దయ్యమే

**రేవంత్ అనే భూతం రాష్ట్రాన్ని నాశనం చేస్తుంది.**

**కృష్ణా, గోదావరి నీళ్లు పుష్కలంగా వచ్చినా పంటలు ఎండబెడుతున్నారు.**

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (మీడియా టుడే)**
రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు పట్టిన పీడ కాంగ్రెస్ దయ్యమేనని, రేవంత్ అనే భూతం ఈ రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. అందుకే తెలంగాణలో నీళ్లు, అభివృద్ధి కుంటుపడ్డాయని అన్నారు. ప్రజలు ఏమడిగినా ఎల్‌నినో సాకుతో కాంగ్రెస్ నాయకులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కన్నెపల్లి పంపుహౌస్‌ను ఇవాళ ప్రారంభించినా నీళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా 11 వేల క్యూసెక్కుల నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉన్నప్పటికీ కేవలం 7 వేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. రైతులు పంటలు వేసుకోవాలా? వద్దా? అని స్పష్టంగా చెప్పమంటే ప్రభుత్వం నుంచి సమాధానమే లేదని విమర్శించారు.మన నీళ్లను దోచుకుపోతుంటే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి ఉత్తరం రాయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఇంతకన్నా తక్కువ నీళ్లు ఉన్న సమయంలోనే పంటలు బ్రహ్మాండంగా పండించు కున్నామని గుర్తుచేశారు. ఆనాడే వాళ్ల బాసులైన చంద్రబాబు మెడలు వంచి తెలంగాణను సస్యశ్యామలం చేసుకున్నామని అన్నారు.కృష్ణా, గోదావరి నీళ్లు పుష్కలంగా వచ్చినా పంటలు ఎండబెడుతున్నారని ఆరోపించారు. కండ్లముందే ఆంధ్రకు నీళ్లు దోచుకుపోతుంటే కబోదుల్లా ఇక్కడి సీఎం, మంత్రులు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.పంటలు పండనివ్వొద్దనే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టిందని జగదీష్‌రెడ్డి ఆరోపించారు. పంటలు పండితే నీళ్లు, కరెంటు, బోనస్‌లు ఇవ్వాల్సి వస్తుందనే కుట్రలు చేశారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా వ్యవహరిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడే పాదయాత్ర చేసి పంటలు కాపాడారని జగదీష్‌రెడ్డి అన్నారు. ఇవాళ రైతుల తరఫున ఎటువంటి పోరాటానికైనా కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఒక్క ఎకరం కూడా ఎండనీయొద్దని మిర్యాలగూడ రైతు ధర్నాలో కేటీఆర్ స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు.మరోమారు పాదయాత్రలు చేసైనా సరే రైతుల పంటలు ఎండకుండా పోరాడతామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

# విద్యుత్ తీగ తగిలి లారీ క్లీనర్ మృతి

**- నిందితుడిపై కేసు నమోదు**

**- పంటలకు రక్షణ పేరుతో ప్రమాదకర విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు**

**ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 15**
రాయ్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ నేరడిగొండ మండలం కుప్టి వద్ద మరమ్మతుల్లో ఉన్న బ్రిడ్జిని గమనించకుండా అతివేగంగా వెళ్లి అక్కడ ఉన్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో బ్రిడ్జి మరమ్మతులు చేస్తున్న పలువురు కార్మికులు అక్కడ నిద్రిస్తుండగా, వారి నిద్రిస్తున్న బట్టలపై నుంచి లారీ వెళ్లింది. అయితే లారీ అతివేగంగా వస్తున్న విషయాన్ని గమనించిన కార్మికులు(ఒకరికి స్వల్ప గాయం) తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదంలో మనుషులు మరణించి ఉంటారనే భయంతో లారీ డ్రైవర్ అవదేశ్, క్లీనర్ రూపేష్ లారీని వదిలి పరారయ్యారు. ఈ క్రమంలో నేరడిగొండ మండలం గాంధారి గ్రామ శివారులో ఆత్రం చంద్రబాన్ కౌలుకు తీసుకున్న మొక్క జొన్న పంటకు రక్షణగా అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రమాదకర విద్యుత్ తీగను తగిలి లారీ క్లీనర్ రూపేష్ కుమార్ (21) ం/శీ గణేష్ యాదవ్, బీహార్, అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పంటలకు రక్షణ పేరుతో అక్రమంగా ప్రమాదకర విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన ఆత్రం చంద్రబాన్‌పై హత్య నేరంతో సమానమైన కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.పంటలకు రక్షణగా జంతువులు రాకుండా ఏర్పాటు చేసే అక్రమ విద్యుత్ తీగల వల్ల మనుషులు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సీఐ సూచించారు. జిల్లాలో ఇప్పటికే ఇలాంటి ప్రమాదకర విద్యుత్ తీగల కారణంగా ప్రాణనష్టం జరిగిన ఘటనలు నమోదయాయని తెలిపారు. ప్రాణం కంటే పంట ఎక్కువ కాదు అని స్పష్టం చేశారు. ఎవరూ తమ పొలాలకు రక్షణ పేరుతో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయవద్దని హెచ్చరించారు. అదేవిధంగా లారీ ప్రమాదం చేసిన లారీ డ్రైవర్ అవుతేష్ కుమార్ యాదవ్ (21) ం/శీ పుకన్ యాదవ్, లారీ డ్రైవర్, పై సైతం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న మరిపడిగలో సిపియం బహిరంగ సభ



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామం మంగళవారం రోజు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సంధర్భంగా సెప్టెంబర్17న మరిపడిగ గ్రామంలో జరిగే సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు ప్రజలను కోరారు. మరిపడిగ గ్రామంలో బహిరంగ సభ కరపత్రాలు మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి మల్లేశంతో పాటు ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ బృందం హాజరవుతారని తెలిపారు. సభలో మేధావులు,గ్రామ పెద్దలు,యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)గుండాల మండల కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ అనంతుల అంజయ్య, పెద్ద రామయ్య,ఎండీ ఖలీల్,అడ్వకేట్ బోయిని హన్మంతు,కొలిచెలిమి అబ్బయ్య,కాడబోయిన సత్తయ్య, బండారు సాలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**గజ్వేల్ సెప్టెంబర్ 15 మీడియా టూ డే**
ఇంజినీర్స్ డే సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అసోసియేషన్ సభ్యులు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ, ఇంజినీర్స్ డేను పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను అసోసియేషన్ తరఫున భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సురేష్,కార్యదర్శి మొహమ్మద్ ఉవేస్,సభ్యులు నరేష్, శ్రీకాంత్, బాలాజీ,సుమంత్,రాజశేఖర్ రెడ్డి, వినీత్, లింగ శ్రీకాంత్, సంజయ్,మురళి, నివేశ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలోవాలంటీర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే.. ఏవో సాయి శివ

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండల పరిధిలో ప్రతి రెవెన్యూ గ్రామంలో డిజిటల్ పంట సర్వే ను ప్రవేట్ వాలంటీర్ల ద్వారా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి సాయి శివ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.రెవెన్యూ గ్రామాలలో రైతులు ఈ వానాకాలం సీజన్లో వేసిన వివిధ పంటలు,పంట రకాలు మరియు సాగునీటి వసతులతో కూడిన వివరాలను ప్రతి సర్వే నంబర్ వారీగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా వాలంటీర్ల ద్వారా నమోదు చేయబడుతుందని ఆయన తెలిపారు. వాలంటీర్లు నమోదు చేసిన డిజిటల్ పంట సర్వే వివరాలు ఎప్పటికప్పుడు రైతుల మొబైల్ కు సందేశం రూపంలో పంపు పడుతుందన్నారు. రైతులు వారి మొబైల్ ఫోన్కు వచ్చిన పంట సర్వే సందేశాలను సరిచూసుకొని ఇంకా ఏమైనా పొరపాట్లు ఉంటే మూడు రోజులు వ్యవధిలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయం విస్తీర్ణ అధికారిని సంప్రదించి మీ సమస్యలను సరిచేసుకోగలరని, రైతులు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన విజ్ఞప్తి చేశారు

# గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 15 :**
మంగళవారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని మానేరు నది తీరంలో గల బ్రిడ్జి వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాలను సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.వీరి వెంట సిరిసిల్ల టౌన్, రూరల్ సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్ఐ సిరిసిల్ల అశోక్, సిబ్బంది ఉన్నారు.

# నర్సంపేట మినీ స్టేడియానికి గడ్డి కోత పరికరం అందజేత

## క్రీడాభివృద్ధికి గోక లీలావతి ట్రస్ట్ చేయూత

## క్రీడాకారులు, వాకర్స్‌కు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యం: డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్




**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 15(మీడియా టుడే న్యూస్ )**
నర్సంపేట మినీ స్టేడియంలో క్రీడాకారులు, వాకర్స్‌కు ఇబ్బందికరంగా ఉన్న గడ్డిని తొలగించి స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గడ్డి కోత పరికరాన్ని అందజేశారు.గోక లీలావతి ట్రస్ట్ వ్యవస్థాపకులు గోక రామస్వామి తన సతీమణి గోక లీలావతి జ్ఞాపకార్థం, వారి కుమారులు గోక వినోద్, గోక నాగరాజు సహకారంతో, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్, ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థన మేరకు రూ.12 వేల విలువైన గడ్డి కోత పరికరాన్ని మినీ స్టేడియానికి అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నర్సంపేట ప్రాంతంలో క్రీడాకారులు, క్రీడారంగఛ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో స్టేడియంలో ఉన్న గడ్డిని తొలగించి వాకర్స్, క్రీడాకారులకు మెరుగైన వాతావరణం కల్పించాలని భావించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గోక లీలావతి ట్రస్ట్ వ్యవస్థాపకులు గోక రామస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి రూ.12 వేల వ్యయంతో గడ్డి కోత పరికరాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఇందుకు గోక రామస్వామి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేడియం ఇన్‌చార్జి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గూడెపు బిక్షపతి, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డేవిడ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు దేవేందర్ తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పర్వతం నన్ను పరీక్షించింది నేను విజయంతో సమాధానం ఇచ్చాను

## ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో 72 కి.మీ. పరుగును పూర్తి చేసిన ఏ.ఆర్. కానిస్టేబుల్ అనిల్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 15**
: లడక్ లో 17,618 అడుగుల ఎత్తులో నిర్వహించిన ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో 72 కి.మీ. పరుగును 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో మరియు మరుసటి రోజు లాడక్ మర్థన్ 42.2 కి. మీ లు కూడా పూర్తి చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏ.ఆర్ కానిస్టేబుల్ అనిల్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేరాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏ. ఆర్ కానిస్టేబుల్ అనిల్ లడక్ లో నిర్వహించిన ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి 72 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో విజయవంతంగా పూర్తి చేశారు.సముద్ర మట్టానికి సుమారు 17,618 అడుగుల ఎత్తులో, అత్యంత కఠినమైన కొండ ప్రాంతాలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ పట్టుదల, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటుగా మరుసటి రోజు లాడక్ మర్థన్ 42.2 కి. మీ కూడా పూర్తి చేయడం జరిగింది.ప్రజాసేవలో నిరంతరం విధులు నిర్వర్తిస్తూనే ఇటువంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లలో పాల్గొంటూ విజయాలు సాధించడం ద్వారా పోలీస్ ఫోర్స్‌లోని యువ సిబ్బందికి అనిల్ ఆదర్శంగా నిలిచారని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి పోటీల్లో మరింత ప్రావీణ్యం సంపాదించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఖర్దుంగ్ లా పర్వత మార్గం నా




శారీరక, మానసిక సామర్థ్యాలకు ఒక కఠినమైన పరీక్షగా నిలిచింది. ప్రతి అడుగు నా పరిమితులను పరీక్షించినప్పటికీ, నా ఆత్మస్థైర్యాన్ని మాత్రం ఓడించలేకపోయింది. ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగి 72 కి.మీ. పరుగును పూర్తి చేశానని అనిల్ తెలిపాడు.

# రేపల్లె ఘటనకు బాధ్యులైన నిందితులను సర్పంచును కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు అఖిలపక్ష పార్టీలు డిమాండ్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 15)**
జోగులాంబ గద్వాల మండలం రేపల్లె గ్రామంలో ఒక దళిత యువకుడు దీజ( బోయ)అమ్మాయి ప్రేమ పెళ్లి చేసుకొన్న సంఘటన లో కుల వివక్షత కారణంగా అబ్బాయి ఇంటిని కూల్చి వేయడం జరిగింది ఇలాంటి సంఘటన లు గ్రామాలలో జరగకుండా ప్రభుత్వ అధికారులు పాలకులు చట్ట పరమైన అంశాల పై లాయర్ల ద్వారా చైతన్యం చేయాలని కోరారు ఇలాంటి సంఘటన మళ్లీ జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలనారు ఈ సంఘటనలో దళితుల ఇంటిని కూల్చిన వారిపై కేసు నమోదు చేయడంతో పాటు వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి గ్రామ సర్పంచ్,ఈ సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు వెంకటస్వామి బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి కే వినోద్ కుమార్ బి ఆర్ఎస్పి నాయకుడు కురువ పుల్లయ్య తెలంగాణ జన సమితి నాయకుడు ఆలూరు ప్రకాష్ గౌడ్ సి ఎల్ సి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్ అవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు అతికూర్ రెహమాన్ రహమతుల్లా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు శంకర ప్రభాకర్ సిపిఐ నాయకుడు ఆంజనేయులు దళిత ఐక్యవేదిక నాయకుడు మోహన్ జూ.శ్రీ నాయకులు దానయ్య సిపిఐ నరసింహ టీవీ నాగన్న తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ స్థాయి సమావేశం

**భూపాలపల్లి/ఆర్సీ మీడియా టుడే సెప్టెంబర్ 15:**
భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశం బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ మంకెన కార్తీక్ పాల్గొన్నారు.అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోని సోషల్ మీడియా 9 మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, గ్రామ శాఖల సోషల్ మీడియా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు స్పష్టంగా వివరించేలా సోషల్ మీడియా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు పట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సోషల్



మీడియా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు వాస్తవాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో సోషల్ మీడియా కీలక వేదికగా మారిందని, పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సోషల్ మీడియా కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి తోట రజిత్ నాయకులు తోట సంతోష్, ఒద్దుల అశోక్ రెడ్డి,ఉడుత మహేందర్, బౌతు విజయ్, పృధ్వి, నాగపురి శ్రీధర్,గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ రావు, చిట్యాల మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్, మొగుళ్లపల్లి అధ్యక్షులు ఎండి రఫీక్,రేగొండ మండల అధ్యక్షుడు పున్నం రవి, కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు సూదనబోయిన ఓం ప్రకాష్ గణపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, దుర్గం అంజి, సమీర్,మహేష్, నాగరాజు, చిలువేరు రాజు,గ్రామ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పర్వదినాన పూజలు నిర్వహించిన సర్పంచ్ దూపటి లక్ష్మీ వెంకటేష్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు15(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా తూర్పుగూడెం గ్రామ పంచాయతీ వద్ద వినాయకుడిని ప్రతిష్ఠ చేసారు. గ్రామ సర్పంచ్ దూపటీ లక్ష్మివెంకటేష్ గౌడ్ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏదుల సందీప్,మాదని దోర్నిస్,భక్తులు బండి రాజు, చంద్రగిరి బాలయ్య,దూపటి మల్లేష్,సూదగాని సురేష్, దూపటి చిన్న మల్లేష్,లగ్గాని రవి,గ్యాదపక నరేందర్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక భరోసా



**యాచారం:** మండలంలోని నందివనపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లిగుట్ట తండాకు చెందిన సభావత్ తీక్లి ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న బి.ఎన్.ఆర్. ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు.కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న శేఖర్ రెడ్డి, ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు సభావత్ హరీశ్వర్, నూకం శ్రీలత--మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్గమల్ల రవి, బర్ల మల్లేష్, పంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శనానికి మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 15 న్యూస్**





తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గణనాథుని దర్శనానికి కమిటీ సభ్యులతో కలిసి మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానిస్తూ ఉత్సవాల వివరాలను కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానాన్ని స్వీకరించి, గణనాథుని దర్శనం చేసుకునేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ డివిజన్ అధ్యక్షులు నిరుడు శ్రీరాములు, గిరికటి కృష్ణంరాజు గౌడ్, తూళ్ల నరహరి గౌడ్, ఉమేష్, డి. రవికుమార్, జె. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం బీజేపీ మండల కన్వీనర్ గా మంద మహేష్

**భూపాలపల్లి/ ఆర్సీ మీడియా టుడే సెప్టెంబర్ 15**



గణపురం మండల కేంద్రానికి చెందిన మంద మహేష్ ను బీజేపీ గణపురం మండల కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది అని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిదర్ రెడ్డి ప్రకటించారుమంద మహేష్ 2009 నుండి 2011 వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా,2011లో భూపాలపల్లి సిద్దార్థ డిగ్రీ కళాశాల కన్వీనర్ గా,2012 నుండి 2014 వరకు గణపురం మండల కన్వీనర్ గా,2014 నుండి 2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేవైమ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా,2017 నుండి 2021 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేవైమ్ ప్రధాన కార్యదర్శి గా,2021 నుండి 2024 వరకు బీజేవైమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా,2024 నుండి 2016 వరకు బీజేవైమ్ కళాశాల విభాగంలో రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు మంద మహేష్ ఎన్నో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసిన ఫలితంగా అక్రమ కేసులలో మంద మహేష్ ను ఇరికించి పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టు తిప్పడం జరిగింది,మలిదశ తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన సందర్భాలు కూడా ఉన్నాయి ఈ 16 సంవత్సరాల కాలంలో జరిగిన ప్రతి ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేశారు,అలాగే రాష్ట్ర లో జరిగిన ఉప ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్,మునుగోడు,నాగార్జున సాగర్, ఎన్నికలలో వెళ్ళి పనిచేయడం జరిగింది,అలాగే హైద్రాబాద్ జి హెచ్ ఎం సి ఎన్నికలలో సీతాఫల్ మండి ఎన్నికలో కూడా పని చేశారు,అలాగే గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో కరోనా సమయంలో బీజేపీ అభ్యర్థి రావుల కిషన్ కోమల గెలుపు కోసం నా చేశారూ,బిజెపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పని చేసున్న కారణంగా మంద మహేష్ ను గణపురం మండలం లో ఏ పార్టీ నాయకుణ్ణి కూడా చేయని విధంగా అధికంగా ముందస్తు అరెస్టు చేసి ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్లు లోనే రాత్రి పూట ఉంచుకొని వారి కుటుంబ సభ్యులను మనో వేదనకు గురు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయితన ఎన్నికకు సహకరించినటువంటి బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యేఅభ్యర్థి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ఎడునుతుల నిషిదర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి, జన్నే మొగిలి, లింగంపల్లి ప్రసాద్ రావు వెన్నంపల్లి పాపన్న కన్నం యుగంధర్ నాగపురి రాజమౌళి గౌడ్ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాటికొండ రవి కిరణ్ దొంగల రాజేందర్,పెండ్యాల రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### ఈ నెల 17న ఘనంగా కృతజ్ఞత ర్యాలీలు నిర్వహించాలి: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



**నారాయణఖేడ్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, వారి అభివృద్ధికి విశేష కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీన నియోజకవర్గంలోని ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞత ర్యాలీలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఉద్యమ సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంపుతో పాటు తెలంగాణలోని ప్రతి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసి గిరిజనులకు కేసీఆర్ అండగా నిలిచారని భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో కేసీఆర్ నాయకత్వంలో సుమారు 60 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడంతో పాటు తండాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.90 కోట్ల వరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎస్టీ విద్యార్థుల కోసం నియోజకవర్గంలో రూ.9 కోట్లతో నాలుగు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు .గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు కృతజ్ఞతగా ఈ నెల 17న ప్రతి తండాలో ర్యాలీలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాల్‌రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బాధలుగామ నగేష్, మాజీ సర్పంచ్ రాజునాయక్, నాయకులు చింటూ, నరేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు ఇస్తాం

### జర్నలిస్టులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ



**నారాయణఖేడ్:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాల పట్టాలు అందించి, ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇండ్ల స్థలాలు రాని జర్నలిస్టులు ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమందికి ఇండ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, వారికి ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంజీవరెడ్డి తెలిపారు. ఇండ్ల స్థలాల పట్టాల విషయంలో ఎవరి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పారదర్శకంగా ప్రక్రియ చేపట్టి, అర్హులకు స్థలం కేటాయించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేలా సహకరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దోపిడీ కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

### - 2017 నాటి కేసులో నిందితులకు శిక్ష.. ఒక్కొక్కరికి రూ.300 జరిమానా

**నిర్మల్ సెప్టెంబర్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

. ఏడేళ్ల క్రితం నమోదైన దోపిడీ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరికి నిర్మల్ గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. నిందితులు ఒక్కొక్కరు రూ.300 జరిమానా చెల్లించాలని తీర్పు వెలువరిం చింది. నేరం జరిగిన ఏళ్ల తర్వాత కూడా పటిష్ట ఆధారాలతో నిందితులకు శిక్ష పడేలా పోలీసులు దర్యాప్తు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2017 సెప్టెంబర్ 27న అర్ధరాత్రి రామాయంపేట నుంచి ఔరంగాబాద్ వైపు ఈచర్ వాహనంలో వెళ్తున్న ఫిర్యాదుదారు మహ్మద్ అజీజ్‌ను సరస్వతీనగర్/ఎస్ .ఎస్.నగర్ సమీపంలో స్కార్పియో వాహనంలో వచ్చిన నలుగురు వ్యక్తులు అడ్డగించారు. అనంతరం వాహనం క్యాబిన్‌లోకి ప్రవేశించి అజీజ్‌పై దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.24 వేల నగదు, రూ.13 వేల విలువైన శాంసంగ్ మొబైల్ ఫోన్, డ్రైవింగ్ లైసెన్స్‌ను దోచుకున్నారు.ఈ ఘటనపై ముధోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులపై నేరం రుజువు చేసేందుకు అవసరమైన ఆధారాలను న్యాయస్థానంలో సమర్పి ంచారు. విచారణ అనంతరం నాందేడ్‌కు చెందిన మొహమ్మద్ ఇమ్రాన్ ఖురేషీ (22), నిజామా బాద్‌కు చెందిన అన్వర్ ఖాన్ (24)లను న్యాయస్థానం దోషులుగా నిర్ధారించింది .సెక్షన్ 235(2) సీఆర్పీసీ ప్రకారం ఇద్దరు నిందితులకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.300 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.కేసును పటిష్టంగా దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రాసిక్యూషన్ అధికారిని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించారు. నేరాలకు పాల్పడే వారు ఎంతకాలం గడిచినా చట్టం నుంచి తప్పించుకోలేరని ఎస్పీ స్పష్టం చేశారు. నేరస్తులకు శిక్ష పడేలా పోలీసు శాఖ ఆధారాలతో కూడిన పటిష్ట దర్యాప్తును కొనసాగి స్తుందని తెలిపారు.కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లో ఎస్ఐ కె. రమేష్ ఎల్ఓఅసిస్టెంట్ కోర్ట్ ఎల్ఓ ఎం. ప్రభాకర్, సిడీఓ మహేందర్ సింగ్ (ముధోల్) కీలకంగా వ్యవహరించారు.

# కరీంనగర్‌లో 49,025 మంది విద్యార్థులకు ‘స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్

### పోషక ఆహారాలు ఏకాగ్రత హాజరు పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహారం



**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 15**

సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారాన్ని విద్య సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, హాజరు, విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్టనర్ గా చేపట్టిన “ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్” హరే కృష్ణ మూవ్మెంట్ ను కరీంనగర్ మార్కెట్ యార్డులో సుమారు రూ.8 కోట్ల వ్యయంతో, రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సెప్టెంబర్ 16న రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారని.ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని:లి 1891 మంది విద్యార్థులు అందులో 848 బాలికలు, 1043 బాలురులి 34 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు- 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు- 1 జూనియర్ కళాశాలవారపు మెనూ:- సోమవారం: ఇడ్లీ - సాంబార్- మంగళవారం: పూరీ - ఆలూ కుర్మా- బుధవారం: దోశ - చట్నీ- గురువారం: ఉప్మా - చట్నీ- శుక్రవారం: మిల్లెట్ ఇడ్లీ - సాంబార్- శనివారం: బోండా - చట్నీవిద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారని తెలియాజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్,రెడ్డికి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు.లిఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ చైర్మన్, సొసైటీ చైర్మన్ మండలంలోని గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్, చీూఖ×, ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17న ఇచ్చోడ లో కాంగ్రెస్ పార్టీ భారీ సమావేశం

### ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరు

### -- కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు దిశ నిర్దేశం - -ఏర్పాట్లు పరిశీలించిన డిసిసి అధ్యక్షులు

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 15**

ఈ నెల 17న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు నిర్వహించనున్న ఏఐసీసీ ఆర్ జీపీఆర్ ఎస్ శిక్షణ కార్య క్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించనున్న ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంట గంగారెడ్డి గార్డెన్‌ను మంగళ వారం ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ సందర్శించి, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు మరియు పనులను పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి గారు సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, మాజీ గుడిహత్నూర్,ఇచ్చోడ



మండల అధ్యక్షులు అంకత్ రవి, ప్రవీణ్ రెడ్డి ఆడే గామా, గెర్జమ్, దుబార్పేట్ సర్పంచులు అనుసయా పోత రెడ్డి,కనక విజయ్ ప్రకాష్ విట్టల్ , ఇచ్చోడ మాజీ వైస్ చైర్మన్ నాగ్‌నాథ్ అప్ప ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ

# ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పక్కన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, సెప్టెంబర్ 15 (మీడియా టుడే)–:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే 19వ తేదీన 'జాబ్ మేళా' అనే బూటకపు నాటకానికి తెరతీశారని కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై ధ్వజమెత్తారు. కోదాడ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నానని, జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే జాబ్ మేళాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ మోసాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టడానికే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. కేవలం సిమ్ కార్డులు అమ్మేవి, సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకులు, సిమెంట్ ఫ్యాక్టరీల్లో రోజువారీ కూలీ పనులను (పది, పదిహేను వేల జీతాలకు) ఉద్యోగాలుగా చూపుతూ యువతను మోసం చేస్తున్నారని, అలాగే ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు మంత్రిగా కొనసాగుతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో ప్రజలకు వెల్లడించాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమమైన ఈ జాబ్ మేళా కోసం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మొదలుకొని కింది స్థాయి గ్రామ కార్యదర్శి వరకు ప్రభుత్వ అధికారులను వాడుకోవడం దారుణం. ప్రభుత్వ జీతాలు తీసుకునే అధికారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎందుకు ఊడిగం చేయాలి? సింగరేణి సంస్థ (జూ= ఫండ్స్) నిధులతో కార్యక్రమం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు వస్తే కేవలం 300 మందికే ఆఫర్ లెటర్లు ఇచ్చారు. అందులో 100 మంది కూడా నియామకం కాలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, గత జాబ్ మేళాలో ఎంతమందికి, ఏయే కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చారో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి. నిరుద్యోగులకు నెలకు రూ. 4000 భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇంతవరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి హామీ ఏమైంది? పకోడీలు వేసుకోవడం, బజ్జీలు అమ్ముకోవడం ఉద్యోగం కాదని గతంలో ఎద్దేవా చేసిన నాయకులు, ఇప్పుడు చదువుకున్న యువతను చిన్న చిన్న కూలీ పనులకు పంపడాన్ని ఏమనాలి? నీటిపారుదల శాఖలో 300 లష్కర్ పోస్టులను ఒక్కొక్కటి 3 లక్షల రూపాయల చొప్పున అమ్ముకున్నారు. స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారు. కోదాడ పట్టణాన్ని శుభ్రం చేయడానికి 70 మంది మున్సిపల్ కార్మికులను పనిలోకి తీసుకుని, వారి వద్ద తలా రెండు లక్షలు వసూలు చేశారు. ఇప్పుడు వారికి కనీసం జీతాలు ఇవ్వకుండా రోడ్డున పడేసి వారిని తీవ్ర నిరాశకు గురిచేశారు.కోదాడలో ఖ+ఀ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పేరుతో నాణ్యత లేని పైపులు వేసి కోట్లు దండుకుంటున్నారు. కాల్వల్లో రైతులకు సాగునీరు లేదు, కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సమస్యల పరిష్కారంపై సమీక్షలు లేవు.కాంగ్రెస్ నాయకులు తమ అవినీతిని, వైఫల్యాలను దాచుకోవడానికి ఆడుతున్న ఈ జాబ్ మేళా నాటకాలను యువత, నిరుద్యోగులు గమనించాలని, వారి మాయమాటలకు మోసపోవద్దని మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్, అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ చీమ నరేష్ కోదాడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్ కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు గౌడ్ కోదాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట కిరణ్ కుమార్ , పిట్టల భాగ్యమ్మ కోదాటి కృష్ణయ్య హనుమానాయక్ , పి వీరయ్య , కరీం బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ విద్యా ఎక్స్‌పోజర్ టూర్‌తో నూతన స్ఫూర్తి

### ప్రపంచం లో అత్యుత్తమ విద్యావిధానం జపాన్ ది : ప్రిన్సిపాల్ తల్లూరి సాయేశ్వరి

**నడిగూడెం సెప్టెంబర్10 15(మీడియా టుడే)–:** నడిగూడెం మండలం, కర్విరాల మోడల్ స్కూల్ నుండి జపాన్‌లో 05.09.2026 నుండి 12.09.2026 వరకు నిర్వహించిన విద్యా ఎక్స్‌పోజర్ టూర్‌లో పాల్గొనే అవకాశం నాకు లభించడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను. ఈ పర్యటన ద్వారా జపాన్ విద్యా వ్యవస్థ, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ, పరిశుభ్రత, క్రీడలు, సాంకేతికత మరియు వినూత్న బోధనా పద్ధతులపై విలువైన అవగాహన పొందాను.జపాన్ పాఠశాలల్లో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, బాధ్యత, సమయపాలన, పరిశుభ్రత, క్రీడలు మరియు సామాజిక విలువలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ మంచి విధానాలను మన తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల అవసరాలకు అనుగుణంగా అమలు చేయడానికి కృషి చేస్తాను.ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా కి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస్ కి, ౯జజు౯ డైరెక్టర్ శ్రీ రమేష్ కి, మోడల్ స్కూల్స్ అదనపు సంచాలకులు శ్రీ శ్రీనివాస చారి కి, సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ అశోక్ కి



నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాకు ఈ అద్భుతమైన అవకాశాన్ని అందించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.జపాన్‌లో పొందిన జ్ఞానం, అనుభవం మరియు స్ఫూర్తిని నా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సహచరులతో పంచుకుంటూ, తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి నా వంతు కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను.౧ ప్రపంచంలో ఉత్తమమైన విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని మన పాఠశాలల్లో ఆచరణలోకి తీసుకురావడమే ఈ ఎక్స్‌పోజర్ టూర్ యొక్క నిజమైన లక్ష్యం.

# నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలి

**- ఇది రైతు దగా ప్రభుత్వం. - గ్రామాలు చీకట్లలో ఉన్నా పాలకులు మాత్రం వెలుగుల్లో ఉన్నారు..**

**- ఎమ్మెల్యేకు పార్టీలు మారడం తప్పా అభివృద్ధిపై ధ్యాస లేదు.**

**గద్వాలలోని రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న...**

**-టిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్‌కుమార్.**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు సెప్టెంబర్ 15**

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆరోపించారు. ఇది రైతుల సంక్షేమాన్ని పట్టించుకునే ప్రభుత్వం కాదని రైతు దగా ప్రభుత్వమని ఆయన విమర్శించారు.గద్వాల అగ్రహారం సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులతో కలిసి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ శాఖ ఎస్.ఈకి వినతి పత్రం అందజేసి తక్షణమే కరెంట్ కోతల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ...రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ 24 గంటల



ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందించడం లేదని ఆరోపించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లో ఓల్టేజీ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని దీంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు రాత్రి వేళల్లో విద్యుత్ కోసం పొలాల్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందకపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన రైతు బీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం వల్ల రైతు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు పంట రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ అనేక మంది రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని ఆరోపించారు.రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కేవలం అభివృద్ధి పేరుతో పార్టీలు మారడం తప్పా తన అధికారం,సంపాధన పై ఉన్న ధ్యాస గద్వాల నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమంపై ఏమాత్రం ధ్యాస లేదని విమర్శించారు.గద్వాలలో అధికారిక పార్టీలో రెండు పవర్ సెంటర్లు ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు రైతుల సమస్యలు విద్యుత్ సమస్యలపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలు చీకట్లలో ఉన్నప్పటికీ పాలకులు మాత్రం వెలుగుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను పటరైతుల మోటార్లు కాలిపోవడం లోఓల్టేజీ విద్యుత్ కోతలతో రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి కొనసాగిస్తే రాబోయే రోజుల్లో రైతులను,ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ వారి తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బుచ్చిబాబు రంగస్వామి వెంకట్రాములు విష్ణు గోవిందు బలరాం నాయుడు రవి సలీం సుభాష్ లక్ష్మన్న గోపాల్ మీసాల కిష్టన్న చిన్న రాముడు జమ్మన్న విజయ్ భీమన్ గౌడ్ దయాకర్ వెంకటేష్ అమ్రేష్ వాసు నర్సింహా సర్వేష్ రాము మల్దకల్ ఆంజనేయులు కార్యకర్తలు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డాక్టరేట్ గ్రహీత బ్యాగరి వెంకటేష్‌కు ఘన సన్మానం



**కుల్కచర్ల /చౌడాపూర్ (మీడియా టుడే) సెప్టెంబర్ 15:** న్యూఢిల్లీలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న బ్యాగరి వెంకటేష్‌ను మండల కేంద్రంలో పూలే-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వెంకటేష్ డాక్టరేట్ సాధించడం గ్రామ ప్రజలకు గర్వకారణమని, ఆయన సమాజ సేవ నిరుపేదలకు ఆదర్శనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బి. శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బి. రాము, గ్రామ ఉపసర్పంచ్ బి. రాజు, మాజీ ఉపసర్పంచ్ బి. నర్సింలు, బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు సేవ్వ రమేష్, పూలే-అంబేద్కర్ సంఘం నాయకులు నర్సింలు, యాదయ్య, జంగయ్య, కృష్ణయ్య, విజయ్, గణేష్, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలకు 30 మంది విస్డం హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

### అభినందించిన ప్రముఖులు



**రాయికల్ : మీడియా టుడే:సెప్టెంబర్ 15:** పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో విస్డం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్ 17 బాల బాలికల విభాగంలో మారంపల్లి శ్రేయాస్, పంచతి విష్ణుప్రియ, మధు వర్షిని, వాలీబాల్ అండర్ 17 బాల బాలికల విభాగంలో కాసారపు మహీధర్, ఐలవేణి మహిత, మూల వరునిక, అండర్ 14 వాలీబాల్ బాలబాలికల విభాగంలో ఎద్దండి రూప్యరెడ్డి, గోపు జాశ్విని, ముక్కెర సిద్ధు, అండర్ 14 కబడ్డీ లో ధనరేకుల హర్షిత్, అండర్ 17 అండర్ 14 ఖోఖో లో మేకల రిషిత్ యాదవ్, పులవేణి మహిధర్, బోడ మిధున, అథ్లెటిక్స్ లో అండర్ 17 బాయ్స్ డిస్కస్ త్రో కాసారపు మహీధర్ ప్రథమ స్థానం, అండర్ 14 గర్ల్స్ విభాగంలో చిదుమళ్ళ శాన్విక 100, 200,హై జంప్ లో మొదటి స్థానం, బోడ మిధున ( లాంగ్ జంప్ ు200మీ )ద్వితీయ స్థానం, 14 బాయ్స్ డిస్కస్ త్రో లో ముక్కెర సిద్ధు ద్వితీయ స్థానం, అండర్ 17 బాయ్స్ క్రికెట్ విభాగంలో కాసారపు మహీధర్, మేకల రిషిత్ యాదవ్, బోరకుంట హర్షిత్, అండర్ 14 బాయ్స్ లో నక్కదాసరి రిత్వేష్, పులవేణి మహిధర్, లింగాల నిశితార్ధ్, ముక్కెర సిద్ధు, తుమ్మల నిక్షిత్, అండర్ 17, 14 గర్ల్స్ చెస్ విభాగంలో ఉమ్మె కుల్సుం, ఎలిపెద్ది అక్షర అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ పీడీ కె. రాజగోపాల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పి ఈ టి లు రవిశ్ రెడ్డి, సునీత ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఎద్దండి రమేష్



**రాయికల్ :మీడియా టుడే: సెప్టెంబర్ 15:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి మండల రెవెన్యూ అధికారి నాగార్జున చేతులమీదుగా ఇటిక్యాల జెడ్ పి హెచ్ ఎస్ లో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఎద్దండి రమేష్ అందుకున్నారు. గత 21 సంవత్సరాలుగా విద్యారంగంలో నిరంతరం చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలియజేశారు. మంగళవారం ఈ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. విద్యావంతులు, ఉపాధ్యాయులు శ్రీ పొన్నం రమేష్,గాజంగి రాజేశం, కుంభాల శ్రీనివాస్, రెడ్డి కన్నవేణి మల్లారెడ్డి, డాక్టర్ పడాల తిరుపతి, శ్రీ కొల్లూరి రాజేందర్, రాజేశం, ముఖ్యర శేఖర్, మహేశ్వర శర్మ, సతీష్ అభయ్ రాజ్, దాసరి రామస్వామి, కృష్ణ హరి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, పుర్రె శ్రీధర్ తదితరులు రమేష్ ను అభినందించారు.

## మైతాపూర్ లో హిందీ, ఇంజనీర్స్ దినోత్సవం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 15:**
రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దినోత్సవం... ఇంజనీరింగ్ డే నిర్వహించారు. మాతృ బాషతో పాటు హిందీలో మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్యను సన్మానించారు. లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని సర్పంచ్ తలారి నాగమణి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్, నాయకులు గోపి రాజరెడ్డి, తలారి రాజేష్, సివిల్ ఇంజనీర్ గాలి రాజు, ఉపాధ్యాయులు కలవకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగరాజం, కొండూరి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 15:**
సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. గ్రామాల్లో జ్వర పిడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని....పారిశుద్ధ్యం, క్లోరినేషన్ కార్యక్రమాలపై పంచాయతీ సిబ్బందితో కలిసి పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సతీష్, నాయకులు సాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి భక్తి శ్రద్ధలతో పూజలు

**నిజామాబాదు సెప్టెంబర్15 (మీడియా టుడే ప్రతినిధి):**



: వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా, వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని కృపతో అంతటా శాంతి సౌభాగ్యాలు సమకూరాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోసిలో భక్తిశ్రద్ధలతో కర్ర వినాయకుడి పూజలు

**- రెండో రోజు విశేష పూజలు.. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం.**

**తానూర్, సెప్టెంబర్ 15 (మీడియా టుడే జిల్లా ప్రతినిధి)**



: నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోసి గ్రామంలో కర్రతో రూపొందించిన వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన కర్ర వినాయకుడికి రెండో రోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.
ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కర్ర వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముధోల్ సీఐ, తానూర్ ఎస్సైతో పాటు పోలీసు అధికారులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.అలాగే భైంసా మున్సిపల్ చైర్మన్ పలువురు వార్డు సభ్యులతో కలిసి కర్ర వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు వారికి స్వాగతం పలికారు.కర్రతో ప్రత్యేకంగా రూపొందించిన వినాయక విగ్రహం ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కలిసి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం అందిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారువినాయక ఉత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు భక్తులు మాలధారణ చేపట్టి ప్రత్యేక భక్తిని చాటుకుంటున్నారు. మాలధారణ చేసిన భక్తులు ప్రతిరోజూ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో బోసి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# మండల స్థాయి విద్యా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 15:**
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాఘవులు అధ్యక్షతన మండల స్థాయి విద్యా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని.. ..విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు అదనపు సమయాన్ని కేటాయిస్తూ కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీ యమన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని కోరారు. వివిధ పాఠశాలల్లో అంకితభావంతో సేవలందించి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా సేవకులకు అతిథులు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సత్కరించడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి, ఎంపిఓ సుష్మ, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ


**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 15:**
రాయికల్ మండలం భూపతిపూర్ నక్కల గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మినారసింహ స్వామి అవతరించిన స్వాతి నక్షత్రం రోజు ప్రతినెల నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం స్వాతి నక్షత్రం కావడంతో గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనే రాములు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి, భక్తులు మాట్లాడుతూ హిందువులు వారి భవిష్యత్తు తరాల జాగ్రత్త రక్షణకోసమే కలిసి ఒకటిగా కలిసి నడుస్తున్నారని, హిందువులు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉంటేనే సంపూర్ణ రక్షణ తోపాటు అస్తిత్వాన్ని కాపాడుకోవచ్చని, దీనితో ధర్మానికి, దేశానికి మేలు, భవిష్యత్తు తరాలకు మేలు కలుగుతుందని అన్నారు. సనాతన ధర్మంలో లోకాసమస్తా సుఖినోభవంతు, సర్వే జనా సుఖినస్సంతు, స్వీయ ఆరాధన సర్వ ఆదరణ అనే ఆచరణ కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్, అర్చకులు వెంకట కృష్ణా, వెంకట రమణ, మామిడిపెల్లి లక్ష్మణ్, వేల్పుల స్వామి యాదవ్, జక్కుల సాగర్, క్యాతం రాజారెడ్డి, నారాయణ, మల్లయ్య, నర్సారెడ్డీ, అనిల్, సంతోష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం--లక్ష్మీపూర్ రహదారికి మరమ్మతులు చేపట్టాలి

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ధర్మారం గ్రామ ప్రజాప్రతినిధుల వినతి**



**జగిత్యాల రూరల్ మీడియా టుడే- సెప్టెంబర్ 15**
జగిత్యాల రూరల్ మండల పరిధిలోని ధర్మారం గ్రామం నుంచి లక్ష్మీపూర్ వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతూ ధర్మారం గ్రామ సర్పంచ్ పరమాల సుమలత మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.రహదారి దెబ్బతినడంతో వాహనదారులు, విద్యార్థులు, రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారికి త్వరితగతిన మరమ్మతులు చేపట్టి ప్రయాణ సౌకర్యం మెరుగుపరచాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి మరమ్మత్తు పనులు త్వరగా జరిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డికొండ ప్రేమనాథ్, మాజీ సర్పంచ్ యాగండ్ల మల్లేష్, వార్డు సభ్యులు కోరేపు రాజ్ కుమార్, ధనేశ్వరరావు, నాయకులు గిద్దె శంకర్, గోస్కుల మహేష్, రాజయ్య, కొమురెల్లి, రాకేష్, రాజన్న, మహేష్, సతీష్, మల్లేష్, తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో యూనిఫామ్‌ల పంపిణీ

**తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో 580 మంది విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ**

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి మండల విద్యాధి కారి వెంకట రాములు**

**గజ్వేల్ సెప్టెంబర్ 15మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో 580 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన రెండు జతల ఉచిత యూనిఫామ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి వెంకట్ రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు. నాణ్యమైన యూనిఫామ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరుకావాలని మండల విద్యాధికారి వెంకట్ రాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కవిత, భాస్కర్, ఉపాధ్యాయులు ఓంకార్, రాధాకృష్ణ, తుమ్మ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**అక్టోబర్ 4న జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా సెప్టెంబర్15(మీడియా టుడే)**
భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, నిర్ణీత కాలపట్టిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ ఓటర్ల జాబితా పరిశీలన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ధర్మ నాయక్‌ను, ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావును నియమించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 19న తుది ఓటర్ల జాబితాతోపాటు ఎన్నికల ప్రకటన విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, ఒక్కో నామినేషన్‌కు తిరిగి చెల్లించని డిపాజిట్‌గా రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన, 26న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించి, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని వెల్లడించారు.అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా శాఖ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడి ఎన్నికను అదేరోజు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, సెప్టెంబర్ 15(మీడియా టుడే)-:**
కూలీలకు ఉపాధి కల్పన ధ్యేయంగా గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్నారని కూలీలు తమ పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చౌదరి చెరువు నందు ఫిష్ పాండు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన కొలత ప్రకారం పనులు చేస్తూ ఉపాధి కూలీలు పూర్తి వేతనం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు ధర్నా లింగయ్య,



నాగారపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజయా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు గుండు వెంకన్న, దున్న అర్జున్,పాలకి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు..